నమస్తే తెలంగాణ

వాతావరణం
గరిష్ఠం 31.0°
కనిష్ఠం 7.4°

ఆదిలాబాద్

ఆదివారం 7, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16

- 'నమస్తే తెలంగాణ' ముగ్గుల పోటీకి విశేష స్పందన
- భారీగా తరలివచ్చిన ఆడపడుచులు
- జిల్లా కేంద్రంలో అలరించిన రంగవల్లులు
- కిటకిటలాడిన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం


మొదటి బహుమతి పొందిన ముగ్గు


ముగ్గులు వేస్తున్న ఆడపడుచులు

8,9


రెండో బహుమతి పొందిన ముగ్గు


మూడో బహుమతి పొందిన ముగ్గు

రంగుల హరివిల్లు

మగువలు వేసిన ముగ్గులతో అవని వర్ణశోభితమైంది. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం రంగుల హరివిల్లును తలపించింది. 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో సాయి వైకుంఠ ట్రస్ట్ సౌజన్యంతో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది. భారీగా తరలివచ్చిన ఆడపడుచులతో స్టేడియం కిటకిటలాడింది. మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు.

- ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ

మెరుగైన రవాణా

- రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చురుకుగా పనులు
- మారుమూల గ్రామాలకు రోడ్లు
- రూ.286.50 కోట్లతో అభివృద్ధి పనులు

3


మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ఉపసనాల నుంచి బేల వరకు నిర్మించిన బీటీ రోడ్డు

ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు జిల్లాలోని రహదారులను పూర్తిగా విస్మరించారు. దీంతో ప్రజలు రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలోని రహదారుల స్వరూపమే మారిపోయింది. గ్రామం నుంచి మండలానికి, మండలం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రహదారుల నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రధానంగా గిరిజన ప్రాంతాల్లోని మారుమూల గ్రామాలకు సైతం బీటీ రోడ్లు నిర్మించారు. రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా రూ.286.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు. దీంతో ప్రజలకు రవాణా పరమైన ఇక్కట్లు తొలగిపోయాయి.

- ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి


పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ తీసుకుంటున్న ఉపాధ్యాయుడు

'పది' ఫలితాలపై దృష్టి

- విద్యార్థులకు 75 రోజుల ప్రణాళిక
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- సందేహాల నివృత్తి, ఆ వెంటనే టెస్టులు..
- క్షేత్రస్థాయిలో ఎంఈవోల పరిశీలన

3

గంగిరెద్దుల ప్రదర్శనకు ఆటంకం ఉండదు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : సంక్రాంతి పండుగ నేపథ్యంలో గంగిరెద్దుల ప్రదర్శనకు ఎలాంటి ఆటంకం ఉండదని ఎస్పీ విష్ణువారియర్ ఒక ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా గంగిరెద్దుల ప్రదర్శనతో ఇంటింటికీ వెళ్లి స్వచ్ఛందంగా ఇచ్చిన కానుకలను స్వీకరించడం సంస్కృతీ సంప్రదాయాల్లో ఓ భాగమని పేర్కొన్నారు. జిల్లా పోలీసుల తరపున ఎలాంటి ఆటంకం ఉండదని తెలిపారు. కేవలం రహదారులపైనే ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వాటినే పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని పేర్కొన్నా రు. ఈ ప్రక్రియలో గంగిరెద్దులను ప్రదర్శించే వారిపై ఎలాంటి చర్యలు ఉండవని సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను, వదంతులను నమ్మవద్దని సూచించారు. గంగిరెద్దులను ప్రదర్శించే వారికి ఆటంకం కలిగినా, ఏదైనా ఇబ్బంది ఎదురైనా పోలీసు వాట్సాప్ నం.83398 6898, డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు.

పిచ్చి కుక్కల దాడిలో చిన్నారికి గాయాలు



పరామర్శిస్తున్న టీఆర్ఎస్ మైనార్టీ సెల్ కార్యదర్శి

నిర్మల్ క్రైం : జిల్లా కేంద్రంలోని గుల్జార్ మార్కెట్ పోలీస్ గుట్ట వద్ద శనివారం ఇంటివద్ద ఆడుకుంటున్న ఐదేళ్ల వయస్సున్న మహ్మద్ రహమాన్‌పై పిచ్చికుక్క దాడి చేసింది. దీంతో కుడి ఎడమ చేతులకు తీవ్రగాయాలయ్యాయి. బాలుడు కేకలు వేయడంతో స్థానికులు పిచ్చి కుక్కను కర్రతో కొట్టారు .ఈవిషయాన్ని తెలుసుకున్న టీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యర్శి కలీం పరామర్శించి పిచ్చి కుక్కలను అరికట్టాలని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

బేల : మండలంలోని సాంగిడి పెన్‌గంగ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6ట్రాక్టర్లను ఎస్సై కోల నరేశ్ కుమార్ శనివారం పట్టుకున్నారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలించే ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్‌కు రూ.5వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈయనతో పాటు కానిస్టేబుళ్లు నర్సింగ్, తానాజీ, స్వామి తదితరులు ఉన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి



వాహనాల తనిఖీ చేస్తున్న ఎస్సై మధుసుమన్

లోకేశ్వరం : వాహనదారులు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై మధుసుమన్ అన్నారు. శనివారం మండలంలోని మన్మథ్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. పలువురు వాహనదారులకు పలు సూచనలు అందజేశారు. వాహనదారులు హెల్మెట్‌తో పాటు వాహనానికి సంబంధించిన నిజ ధృవీకరణ పత్రాలు, లైసెన్స్ కలిగి ఉండి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అతివేగంతో ప్రాణాలు కోల్పోతున్న బాధితుల కుటుంబ పరిస్థితులను గమనించి వాహనాలను నడిపే సమయంలో జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.ఆటో డ్రైవర్లు మోతా దుకు మించి ప్రయాణికులను తీసుకెళ్లవద్దన్నారు. డ్రెస్‌కోడ్ తప్పనిసరి పేర్కొన్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించి సహకరించాల న్నారు. వాహనాల తనిఖీలో పలువురికి జరిమానా విధించారు.

ప్రమాదవశాత్తు బావిలో పడి విద్యార్థి మృతి



బావిలో కనిపిస్తున్న విద్యార్థి నరేశ్ మృతదేహం



నరేశ్ (ఫైల్)



మృత దేహన్ని చూసేందుకు తరలివస్తున్న గ్రామస్తులు

ఇంద్రవెల్లి :

మండలంలోని ముత్నూర్ గ్రామానికి చెందిన గుగ్గె నరేశ్(18) ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడిమృతి చెందినట్లు ఎస్సై గంగారాం తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ముత్నూర్ గ్రామానికి చెందిన నరేశ్ మండలకేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుకుంటున్నాడు. అప్పుడప్పుడు వ్యవసాయ పనులు చేస్తుండేవాడు. రోజూ మాదిరిగా శనివారం ఉదయం పనులకు వెళ్లి వ్యవసాయ బావిలో స్నానం కోసం దిగాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు పడిపోయి మృతిచెందినట్లు ఆయన వివరించారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

విషాదంలో ముత్నూర్ ప్రజలు..

ముత్నూర్ గ్రామానికి చెందిన విద్యార్థి నరేశ్ ప్రమాదవశత్తు బావిలో పడి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. అందరితో కలిసి మెలిసి ఉండే నరేశ్ మృతిని చూసి కంట తడిపెట్టుకున్నారు. నరేశ్ మృతితో ముత్నూర్ గ్రామంలో విషాదం నెలకొంది.

శబరిమలైకి తరలిన మాలధారులు



ఇరుముడులు కట్టుకుంటున్న అయ్యప్పమాలధారులు

తానూర్ : అయ్యప్ప మాలధారణ స్వీరించిన భక్తులు 41 రోజుల దీక్ష విరమణ కోసం శనివారం మండల కేంద్రం నుంచి శబరిమలైకి తరలివెళ్లారు. విఠలేశ్వర ఆలయంలో గురుస్వాములు గోపాల్, పుండ్లీక్, కృష్ణమాచారి ఇరుముడులు కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక వాహనంలో శబరిమలైకి వెళ్లారు. మాధవ్‌రావు పటేల్ తదితరులు ఉన్నారు.

శబరిమలకు పయనం

కుభీర్: మండలకేంద్రంలోని అయ్యప్ప మాలధారణ చేసిన భక్తులు శనివారం శబరిమలకు బయలుదేరారు. శ్రీవిఠలేశ్వరాలయంలో సామూహిక ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గురుస్వాములు పెంటాజీ, ప్యాట గంగాధర్, రాందాస్, ప్రభాకర్ ఇరుముడులను కట్టారు. అనంతరం శబరిమలకు తరలి వెళ్లారు. సర్పంచి గోరేకర్ బాబు, ఎంపీటీసీలు మ్యాకల నర్సప్ప, బొప్ప నాగలింగం, గులాబ్, పి.విజయ్‌కుమార్, ఊషన్న, చందుసేట్ ఉన్నారు.

నేడు ఎంఎల్‌సీ కాటేపెల్లి జనార్ధన్‌రెడ్డి రాక

ఖానాపూర్: ఎంఎల్‌సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి ఆదివారం ఖానాపూర్‌కు వస్తున్నట్లు పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఖానాపూర్‌లోని జేకే గార్డెన్స్‌లో నేడు పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నర్సయ్య, అంబటి గంగన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డితో పాటు ఎంఎల్‌సీ కాటేపెల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌సీ బీ. మోహన్‌రెడ్డి హాజరు అవుతున్నారని తెలిపారు. ఉద్యోగ విరమణ పొందిన బయోసైన్స్ ఉపాధ్యాయుడు ఏనుగు అశోక్‌రెడ్డి సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

అట్టహాసంగా సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీలు



పోటీల్లో తలపడుతున్న ఆదిలాబాద్-నల్గొండ జిల్లా జట్లు

సీసీసీ నస్పూర్ : సెపక్‌తక్రా సీనియర్స్ రాష్ట్ర స్థాయి పోటీలు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నస్పూర్‌కాలనీ సింగరేణి మనోరంజని సముదాయ్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పాత 10 జిల్లాల నుంచి దాదాపు 150మంది క్రీడాకారులు తరలివచ్చారు. ముందుగా క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ఎమ్మెల్సీ పురాణం సతీశ్‌కుమార్, ఎమ్మెల్యే దివాకర్‌రావు క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. సెపక్‌తక్రా తెలంగాణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రిష్ణవేణి హైస్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ బేర సత్యనారాయణ, ఎస్‌వోటూ జీఎం సత్యనారాయణ, డీవైపీఎం తుకారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి వెంకటేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ వంగ తిరుపతి, నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఈశ్వరాచారి, అశోక్, పానుగంటి సత్తయ్య, బండి రమేశ్, అన్నయ్య, హైమద్, గోపాల్‌రెడ్డి, మోతె రాఘవరెడ్డి, లెక్కల విజయ్, సెపక్‌తక్రా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆవును కాపాడిన పశువైద్య సిబ్బంది



ఆవుకు చికిత్సలు అందిస్తున్న డాక్టర్ అవినాష్

బోథ్, నమస్తే తెలంగాణ: మండలంలోని కౌఠ (బీ) గ్రామానికి చెందిన నోముల బాపురెడ్డి అనే రైతుకు చెందిన ఆవును శనివారం సంచార పశువైద్యశాల (1962) సిబ్బంది కాపాడారు. గర్భంతో ఉన్న ఆవు యజమాని 1962కు సమాచారం అందించారు. వెంటనే సంచార పశువైద్యశాల బృందం అక్కడికి చేరుకున్నారు. పశు వైద్యాధికారి అవినాష్ ఆవుకు చికిత్సలు అందించి ప్రసవాన్ని సులువు చేశారు. ఆవు దూడకు జన్మనివ్వడంతో వైద్య సిబ్బందికి రైతు ధన్యవాదాలు తెలిపాడు. వెంట సిబ్బంది భూమన్న తదితరులు ఉన్నారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంచార పశువైద్యశాలతో తన ఆవు బతికిందని రైతు పేర్కొన్నాడు.

నేడు ఓడీఎఫ్‌పై సమావేశం

జైనథ్ :ఈనెల 7న జైనథ్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10గంటలకు (ఓడీఎఫ్) బహిరంగ మల మూత్ర విసర్జన రహిత, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మండల ఎంపీడీవో రామకృష్ణారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులతో పాటు ఉపాధిహామీ సిబ్బంది సకాలంలో హాజరు కావాల్సిందిగా ఆయన తెలిపారు.

నేడు బేలకు మంత్రి రాక

బేల : మండలంలోని కొగ్దూర్ గ్రామానికి ఆదివారం రాష్ట్ర మంత్రి జోగురామన్న వస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రావుత్ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొగ్దూర్ గ్రామంలో మంత్రి జోగురామన్నకు పెద్ద ఎత్తున స న్మానం ఏర్పాటుచేశామని ఆయన వివరిం చారు

దౌనెల్లి గ్రామంలో శివ దీక్షలు ప్రారంభం

కుంటాల : మండలంలోని దౌనెల్లి గ్రామంలో శనివారం పలువురు యువకులు శివ దీక్ష స్వీకరించారు. 41 రోజుల పాటు నియమ నిష్ఠలతో దీక్షను చేపట్టనున్నారు. గ్రామంలోని శివాలయంలో భక్తులు దీక్ష తీసుకున్నారు. దీక్ష చేపట్టిన వారిలో చిన్న గజ్జరాం, రవి, అడెల్లు, మాధన్న, భూమేశ్, లింగన్న, లక్ష్మణ్ దీక్ష చేపట్టారు.

'పది' ఫలితాలపై దృష్టి

- విద్యార్థులకు 75 రోజుల ప్రణాళిక
- ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు
- సందేహాల నివృత్తి, ఆ వెంటనే టెస్టులు..
- క్షేత్రస్థాయిలో ఎంఈవోల పరిశీలన


పదో తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ తీసుకుంటున్న ఉపాధ్యాయుడు

తెలంగాణచౌక్ : పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించింది. గత ఏడాది కంటే మెరుగైన ఫలితాలను సాధించేందుకు పకడ్బందీ చర్యలు చేపడుతోంది. మైదాన ప్రాంతాల్లో ఇప్పటికే పదో తరగతి సిలబస్ పూర్తి కావచ్చింది. ఏజెన్సీ ఏరియాలో అల్లర్లు జరుగుతున్న నేపథ్యంలో సిలబస్ సకాలంలో పూర్తి కాలేదని విద్యాశాఖ పేర్కొంది. ఫలితాలను పెంచేందుకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ప్రతిరోజూ ఉదయం ఒక గంట, సాయంత్రం మరో గంట విద్యార్థులకు సబ్జెక్టుపై రివిజన్ చేసి టెస్టులు నిర్వహిస్తోంది. మండల పరిధిలోని పాఠశాలల్లో ఎంఈవోలు తనిఖీలు చేస్తూ ప్రత్యేక తరగతులను పర్యవేక్షిస్తున్నారు.

పూర్తి కావచ్చిన సిలబస్..

జిల్లాలో మొత్తం 243 పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాసేందుకు విద్యార్థులు సన్నద్ధమవుతున్నారు. ఇందులో జిల్లా పరిషత్ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. వీటి పరిధిలో 10,165 మంది రెగ్యులర్ విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. మరో 976మంది అభ్యర్థులు ప్రైవేట్‌గా పరీక్షలు రాయనున్నారు. మార్చి 15 నుంచి ఎస్సెస్సీ పరీక్షలు ప్రారంభం కానుండగా.. జనవరి మొదటి వారంలోగా సిలబస్ పూర్తి అవుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. ఏజెన్సీలో ఆదివాసీలు, లంబాడాల ఆందోళనలు జరుగుతున్న సందర్భంగా అక్కడి పాఠశాలలు పనిచేయకపోవడంతో సిలబస్‌ను పూర్తి చేయడంలో కొంత ఆలస్యం జరిగింది. ప్రభుత్వ ఆధీనంలోని జడ్పీఎస్ఎస్‌లు, రెసిడెన్షియల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలల్లో ఈసారి మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నారు.

ఫలితాల కోసం ప్రత్యేక ప్రణాళిక..

గత ఏడాది కంటే ఈ సంవత్సరం ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది. గత సంవత్సరం విడుదలైన పదో తరగతి ఫలితాల్లో జిల్లా చివరి స్థానంలో నిలిచింది. 77.15శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలో 28స్థానంలో నిలిచింది. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలను సాధించేందుకు 75రోజుల ప్రత్యేక ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నారు. ప్రతిరోజూ పదో తరగతి విద్యార్థుల కోసం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు, సాయంత్రం 4.55 నుంచి 5.55 గంటల వరకు అదనంగా ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. ఒక్కో రోజు ఒక్కో సబ్జెక్టు ఉపాధ్యాయుడు పూర్తయిన సిలబస్ నుంచి ఒక్కో పాఠాన్ని మళ్లీ రివిజన్ చేసి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రతిరోజూ టెస్టులు పెట్టి విద్యార్థికి విషయ పరిజ్ఞానాన్ని పెంచేందుకు కృషి చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో కచ్చితంగా ప్రత్యేక తరగతులను తీసుకొనేలా ఎంఈవోలు పర్యవేక్షిస్తున్నారు.


డీఈవో కార్యాలయం

ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి..



మార్చిలో ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 75 రోజుల ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నాం. గత ఏడాది ఫలితాల్లో 77.15 శాతం ఉత్తీర్ణతతో జిల్లా రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 28వ స్థానంలో నిలవగా.. ఈ సారి మెరుగైన ఉత్తీర్ణతను సాధించేందుకు కృషి చేస్తున్నాం.

- రవికాంత్, డీఈవో



బాసర ఆలయ సమాచారం

మంగళ వాయిద్య సేవ	వేకువ జామున 3.30 నుంచి 4 గంటల వరకు
అభిషేకం	ఉదయం 4 నుంచి 5 గంటల వరకు
అలంకరణ	ఉదయం 5 నుంచి 6 గంటల వరకు
మహా హారతి	6 గంటలకు
అక్షరశ్రీకార, కుంకుమార్చన, దర్శనం, పూజలు	ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు
మహా హారతి, నైవేద్యం	మధ్యాహ్నం 12.30 గంటలకు
ద్వార బంధనం	ఒంటి గంట నుంచి 2 గంటల వరకు
అక్షరాభ్యాసాలు,కుంకుమార్చన	2 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు
మహా హారతి	: రాత్రి 7.30

పూజా టికెట్ల వివరాలు...

అభిషేకం	రూ. 200 (ఇద్దరికి అనుమతి)
అక్షర శ్రీకారం	రూ. 100
ప్రత్యేక అక్షర శ్రీకారం	రూ. 1000

వసతులు... (వంద గదులు)

తిరుమల తిరుపతి దేవస్థానం :	89 గదులు రూ.200, హాల్‌లో రెండు గదులు రూ.300	
లక్ష్మి సదనం	9 గదులు	రూ. 200
సోమ అతిథి గృహం	4 గదులు	రూ. 1200
యాదగిరిగుట్ట అతిథి గృహం	4 గదులు	రూ. 800
ద్వారక తిరుమల అతిథి గృహం	3 గదులు	రూ. 1000
వేములవాడ అతిథి గృహం	3 గదులు	రూ. 1000
రాజన్న అతిథి గృహం	2 గదులు	రూ. 1500

ముఖ్య ఫోన్ నంబర్లు...

సరస్వతీ దేవస్థాన కార్యాలయం	08752-255550
ఆలయ విచారణ కేంద్రం	08752-255503
ఆలయ ఈవో, సోమయ్య	9491000656



మెరుగైన రవాణా

- రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో చురుకుగా పనులు
- మారుమూల గ్రామాలకూ రోడ్లు

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి : గత ప్రభుత్వాలు జిల్లాలోని రవాణా వ్యవస్థను పట్టించుకోలేదు. దీంతో పలు గ్రామాల ప్రజలు రహదారులు లేక పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వర్షాకాలం వచ్చిందంటే రోజుల తరబడి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయి అష్టకష్టాలు పడేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజన గ్రామాలకు రాచమార్గాలు ఏర్పాటయ్యాయి. రోడ్లపై వాహనదారులు దూసుకుపోతున్నారు. గ్రామాల నుంచి మండల కేంద్రాలకు, అక్కడి నుంచి జిల్లా కేంద్రానికి డబుల్ రోడ్ల నిర్మాణం జరగడంతో వాహదారులు గంట సమయంలోనే జిల్లా కేంద్రానికి చేరుకొనే పరిస్థితి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ రహదారుల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయిస్తోంది. జిల్లాలో ఇప్పటి వరకు రూ.286.50 కోట్లతో రహదారులకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టారు. అవసరమైన చోట వంతెనల నిర్మాణంతో పాటు జిల్లాకు సరిహద్దున మహారాష్ట్ర ఉండడంతో జాతీయ రహదారులను కలుపుతూ డబుల్ రోడ్ల నిర్మాణం జరిగింది. ఫలితంగా ప్రజలకు రవాణా పరమైన సమస్యలు దూరమయ్యాయి. గతంలో రోడ్డు సౌకర్యం లేకపోవడంతో రైతులు తమ పంటలను గ్రామాల్లోని దళారులకు విక్రయించాల్సి వచ్చేది. మారుమూల గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలు బాధపడినా రహదారుల లేకపోవడంతో సరైన చికిత్సలు అందేవి కావు. ప్రస్తుతం ప్రతి గ్రామానికీ రోడ్డు సౌకర్యం ఏర్పడటంతో రైతులు తమ పంటలను వాహనాల్లో దూర ప్రాంతాలకు తీసుకుపోయి మద్దతు ధరలను పొందుతున్నారు. ప్రజలు, గర్భిణులకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే జిల్లా కేంద్రంలోని పెద్ద వైద్యశాలలకు తీసుకుపోయి సరైన చికిత్సలు తీసుకుంటున్నారు.

ఆదిలాబాద్ నియోజకవర్గంలో మండలాల నుంచి జిల్లా కేంద్రానికి పలు రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. చాందా నుంచి మావల వరకు రూ.13 కోట్లుతో, ఆదిలాబాద్ నుంచి కెరమెరి రూ.85 కోట్లతో రహదారులను నిర్మిస్తున్నారు. వీటితో పాటు ఆదిలాబాద్ నుంచి జైనథ్, బేల వరకు, ఉట్నూర్, నార్నూర్, ఇంద్రవెల్లి మండలాల మీదుగా ఆదిలాబాద్‌కు, తలమడుగు మండలం సుంకిడి మీదుగా ఆదిలాబాద్‌కు, తాంసి మండలం సుంకిడి మీదుగా ఆదిలాబాద్‌కు, మహారాష్ట్రలోని కిన్వట్ సరిహద్దు నుంచి బోథ్ మీదుగా జిల్లా కేంద్రానికి రహదారులు నిర్మించారు. ప్రస్తుతం నీరాల నుంచి బాలపూర్ వయా పెండల్ వాడ రూ.35 కోట్లతో ఆదిలాబాద్ నుంచి పొన్నారి. రూ.4 కోట్లుతో పనులు జరుగుతున్నాయి. మావల జాతీయ రహదారి నుంచి చాందా వరకు నాలుగు వరుసల రోడ్డ విస్తరణ రూ.44.3 కోట్లు ఇటీవల మంజూరు కాగా.. టెండర్లు పిలిచి పనులను ప్రారంభించాల్సి ఉంది.

బోథ్ నియోజకవర్గంలో రూ.53.08 కోట్లతో ఎంఆర్ఆర్ గ్రాంటుతో 218 కిలోమీటర్ల పంచాయతీ రహదారుల రెన్యూవల్, రూ.21.24 కోట్లతో సీఆర్ఆర్ గ్రాంట్‌తో 41 కిలో మీటర్ల కొత్త బీటీ రోడ్ల నిర్మాణం, రూ.161.9 కోట్లతో 120.4 కిలోమీటర్ల ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధి, రూ.12.25 కోట్ల టీఎస్‌పీ నిధులతో గిరిజన గ్రామాలకు 21.09 కిలో మీటర్ల రహదారుల అభివృద్ధి పనులు జరిగాయి. వీటితో పాటు పలు గ్రామాలకు డబుల్ రోడ్లను నిర్మిస్తున్నారు. తలమడుగు మండలం సుంకిడి నుంచి తాంసి, తలమడగు వాంకిడి ఎక్స్‌రోడ్డు వరకు రూ.14,75 కోట్లతో పనులు జరుగుతున్నాయి. తలమడుగు మండలం సుంకిడి మహారాష్ట్ర సరిహద్దు మాండ్వి వరకు రూ. 14 కోట్లు, హైలెవల్ వంతెనలు బేల నుంచి చప్రాల వంతెన నిర్మాణం రూ.2 కోట్లతో తాంసి మండలం కరంజిలో రోడ్డుపై రూ. 3కోట్లతో వంతెన, తలమడుగు మండలం కజ్జర్ల, బరంపూర్ రోడ్డుపై వంతెన రూ. 5 కోట్లతో నిర్మిస్తోన్న పనులు జరుగుతున్నాయి.


బేల మండలంలో నిర్మిస్తున్న రోడ్లు

జిల్లాలోని మారుమూల ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా నూతనంగా నిర్మించిన రోడ్లతో ఆయా గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడింది. రోడ్ల నిర్మాణంలో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో వంతెనలు, కల్వర్టు నిర్మిస్తుండడంతో వానాకాలంలో సైతం ప్రయాణం సుఖంగా సాగుతోంది.

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్



ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

బోథ్, నమస్తే తెలంగాణ : అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలో నాయీబ్రాహ్మణ సంఘ భవనంతో పాటు, రజక సంఘ భవన ప్రహరీ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సమైక్యాంధ్రలో కుల వృత్తులు నిర్వీర్యమై వారు ఉపాధిని కోల్పోయారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తోందన్నారు. అర్హులైన వారికి పింఛన్లు, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళిత బస్తీ కింద మూడెకరాల భూమి, విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ప్రత్యేక నిధుల కేటాయింపు వంటి పనులు చేసిందన్నారు. మిషన్ కాకతీయతో చెరువులు బాగు, రైతులకు రుణమాఫీతో పాటు త్వరలో ఎకరానికి రూ 4 వేలు అందించనుందన్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటల కరెంట్ అందిస్తూ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. మూడున్నరేళ్ల కాలంలోనే కనీవినీ రీతిలో అభివృద్ధి చేసిందన్నారు. నాయీబ్రాహ్మణ సంఘ భవనానికి రూ 2 లక్షలు, రజక సంఘ భవన ప్రహరీకి రూ. 2 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ధ్యాన మందిరం కోసం రూ .10 లక్షల అంచనాతో దేవాదాయశాఖకు ప్రతిపాదిస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగుల లక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల శారదరెడ్డి, సర్పంచి మంగారపు సునీత, వీడీసీ చైర్మన్ వై లింగారెడ్డి, పార్టీ కన్వీనర్ ఎస్ రుక్మణ్‌సింగ్, బీ ముత్యంరెడ్డి, డీ నారాయణ రెడ్డి, సోలంకి సత్యనారాయణ, కే వెంకటరమణాగౌడ్, ఎన్ జగన్‌మోహన్‌రెడ్డి, రఫీ, రామాయి సదానందం, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ

బోథ్‌లోని శివభక్త మార్కండేయ ఆలయంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం శనివారం కన్నుల పండువగా జరిగింది. సుబ్రమణ్యస్వామి ఆలయ మూడో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పడిపూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురుస్వాములు మేర్గు నర్సింహదాస్, సదాశివప్పా, ప్రవీణ్, రఘు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పూజా కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోథ్‌తో పాటు కౌఠ (బీ), సొనాల, నేరడిగొండ తదితర గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు తరలివచ్చారు. కౌఠ (బీ) గ్రామానికి చెందిన వై ఉపేందర్‌రెడ్డి భజన బృందం ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ, ఏఎంసీ చైర్ పర్సన్, టీఆర్ఎస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పడిపూజకు హాజరైన బాపురావ్

ఈజీఎస్ సిబ్బంది పని తీరుపై ఆగ్రహం



సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

గుడిహత్నూర్ : ఈజీఎస్ సిబ్బంది పనితీరు బాగాలేదని చెప్పినా పట్టించుకోకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఏలను మార్చాలంటూ డిమాండ్ చేశారు. మండల సర్వసభ్య సమావేశం ఎమ్మార్సీ భవనంలో శనివారం ఎంపీపీ కుమ్మరి సత్యరాజ్ అధ్యక్షతన జరిగింది. శ్మశానవాటిక పనులు పూర్తయినా రికార్డు చేయడంలేదని, కూలీల డబ్బులు చెల్లింపులో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కొల్హారి సర్పంచి సోన్‌టెక్ బాలాజీ ప్రశ్నించారు. పంచాయతీలో ఏం పనులు జరుగుతున్నాయి. కనీసం ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడంలేదని ఎంపీటీసీ కె.వినోద్ ప్రశ్నించగా ఏపీఎం సంగీత సమాధానమిస్తూ పై నుంచి ఆదేశాలు రాలేదని వివరించారు. గుడిహత్నూర్ టీఏ భాగ్యలక్ష్మిని వేరే చోటికి పంపి, ఆమె స్థానంలో మరోకరిని నియమించాలని ఎంపీపీ కుమ్మరి సత్యరాజ్, ఎంపీటీసీ వినోద్ కోరారు. పశువైద్యాధికారి జీవన్ మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేస్తున్నట్లు వివరించారు. విద్యుత్తు శాఖ ఏఈ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సాగుకు 24 గంటల కరెంటు సరఫరా చేయడం రైతులకు శుభదాయకం అన్నారు. ఎంఈవో నారాయణ, ఐసీడీఎస్ సీడీపీవో హసీనా, వ్యవసాయ శాఖ ఏవో మహేందర్, పంచాయత్‌రాజ్ ఏఈ అభినవ్, హార్టికల్చర్ ఏఈ శైలజ, అటవీ, ఆర్టీసీ, వివిధ శాఖ అధికారులు నివేదికలను చదివివినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ కేశవ్ గిత్తె, ఇచ్చోడ ఏఎంసీ చైర్మన్ ఆడె శీల, ఎంపీడీవో పుష్పలత, తహసీల్దార్ ఆర్క మోతిరాం, ఎంపీటీసీలు జ్యోతి, హసీనాబేగం, సర్పంచులు గోడం నిర్మల, జలంధర్, ప్రతాప్, గంగాదేవి, ఈవోపీఆర్డీ లింగయ్య, సీహెచ్‌వో లక్ష్మారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, మండల కోఅప్షన్ సభ్యుడు అబ్దుల్‌గఫార్, ఆత్మ చైర్మన్ జాదవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పంట నష్టంపై అటవీశాఖ స్పందించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ మంజుల

భీంపూర్ : అడవి పందులతో పంట నష్టం తీవ్రంగా ఉందని దీనిపై అటవీ శాఖాధికారులు స్పందించాలని సర్పంచులు, ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. తాంసి మండల పరిషత్‌లో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఈ విషయమై అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అడవి చుట్టూ కందకాలు తవ్వించామని దీనితో అడవి జంతువులు చేలకు రావడం బాగా తగ్గిందని , పత్తి తదితర పంటలు నష్టపోయిన చేలను సందర్శించి పంచనామా చేస్తున్నామని ఆ మేరకు తగు పరిహారాలు మంజూరవుతాయని ఫారెస్టు అధికారులు వివరణ ఇచ్చారు. నిపానిలో త్వరలో సబ్‌స్టేషన్ పనులు మొదలవుతాయని విద్యుత్తు అధికారులు తెలిపారు. ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్తు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ శ్రీనివాస్ కోరారు. జడ్పీటీసీ పులి శ్రీలత, ఎంపీడీవో ఆకుల భూమయ్య, తహసీల్దార్ రాంరెడ్డి, డీటీ రాంచందర్, పశువైద్యాధికారి గజానన్, ఎంసీవో సంతోష్, ఎంపీటీసీలు గంధం లక్ష్మి, మంగళ, కమల, పండిత, కౌడాల లక్ష్మి, గంగన్న, గంగయ్య, రేణుక, ఉపాధ్యక్షుడు కృష్ణ, సర్పంచులు హాజరయ్యారు.

కందులను మార్కెట్‌లోనే అమ్ముకోవాలి

గుడిహత్నూర్ : రైతులు దళారులతో మోసపోకుండా వ్యవసాయ మార్కెట్‌లోనే కందులు అమ్ముకోవాలని ఏఎంసీ చైర్‌పర్సన్ ఆడె శీల అన్నారు. మండల సర్వసభ్య సమావేశానికి మొట్టమొదటి సారిగా శనివారం హాజరుకావడంతో మండల ప్రజాపరిషత్ సభ్యులు, సిబ్బంది ఆమెకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్‌లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని పండించిన పంటలను అక్కడి తీసుకెళ్లి మంచి ధర పొందాలని సూచించారు. సర్కారు రైతుల సంక్షేమం కోసం ఆనేక పథకాలు తీసుకువస్తోందని వానాకాలం పంట నుంచి ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు వారి ఖాతాలో జమ చేసే పథకం ప్రారంభిస్తోందన్నారు. ఎంపీడీవో పుష్పలత, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రుణాలను సకాలంలో చెల్లించాలి

నేరడిగొండ : మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని ఐకేపీ సీసీ బోడ అడెళ్లు సూచించారు. శనివారం మండలంలోని తేజాపూర్ గ్రామంలో గ్రామైక్య సంఘ సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బ్యాంకు ద్వారా పొందిన రుణాలను సకాలంలో చెల్లిస్తే సంఘ సభ్యుల లాభాలను పొందవచ్చన్నారు. పెండింగ్‌లో ఉంటే వాటికి వడ్డీ అధికమై లబ్ధిదారులకు నష్టం వాటిల్లుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులు గమనించి రెగ్యులర్‌గా కిస్తులు చెల్లిస్తూ తక్కువ వడ్డీకి రుణాలు పొందాలన్నారు. చిన్నచిన్న వ్యాపారాలను కూడా కొనసాగిస్తూ లాభాలు పొందవచ్చన్నారు. ప్రతి సభ్యురాలు తీసుకున్న రుణాలను ఎప్పటికప్పుడు చెల్లించేలా చూడాలన్నారు. ఇందులో వీఏవోలు, గ్రామైక్య సంఘ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల సర్వేను పూర్తి చేయాలి



సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

నేరడిగొండ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో మరుగుదొడ్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఈవోపీఆర్డీ ప్రభాకర్ తెలిపారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈజీఎస్, పంచాయతీ, ఐకేపీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓడీఎఫ్ కింద అన్ని గ్రామపంచాయతీల్లో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణాలను ఈ నెల 12లోగా సర్వే పూర్తి చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఇంటింటికీ మరుగుదొడ్డి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ నెల 31 లోగా మంజూరు పూర్తి అయ్యేటట్లు చూడాలన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలున్నాయని ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూస్ ఏఈ ఫెరోజ్, ఈజీఎస్ ఏపీవో మంజుల రెడ్డి, ఐకేపీ ఏపీఎం సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీసీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

బోథ్, నమస్తే తెలంగాణ : పశువులకు రైతులు తప్పని సరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని బోథ్ పశువైద్యశాల ఏడీఏ గంగాధరయ్య, సొనాల పశువైద్య కేంద్రం డాక్టర్ సుశీల్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని కుచ్లాపూర్, పార్డీ (కే), దేవులనాయక్ తండాల్లో శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువుల్లో వచ్చే ప్రాణాంతక వ్యాధుల్లో గాలికుంటు ఒకటన్నారు. ప్రభుత్వం ఉచితంగా టీకాలు సరఫరా చేస్తోందన్నారు. రైతులు తమ ఎద్దులు, ఆవులు, గేదెలకు టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమాల్లో రిటైర్డ్ జేవీవోలు విశ్వనాథం, దశాగౌడ్, జేవీవో ఉమ, సిబ్బంది బీబీసింగ్, మహేశ్, అరవింద్, శశికాంత్, లచ్చన్న, నరేశ్, బాలాజీ, అరవింద్, రూప్‌చంద్ పాల్గొన్నారు.

ఉట్నూర్
ntnews.com ntadilabad.com


ప్రమాదకరంగా పాఠశాల భవనం

- భయాందోళనలో విద్యార్థులు,సిబ్బంది
- మరమ్మతులు చేపట్టాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి



గుండాల ఎస్సీగూడలోని ప్రాథమిక పాఠశాల

నార్నూర్ : మండలం మాహాగావ్ గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల ఎస్సీగూడలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరింది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయ సిబ్బంది భయాందోళనకు గురువుతున్నారు. పాఠశాలలో సుమారు 80 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. భవనం స్లాబ్ పైకప్పులు ఊడిపడుతున్నాయి. వర్షాకాలం పరిస్థితి మరీ అధ్వానంగా ఉంటుంది. విద్యార్థుల, ఉపాధ్యాయుల పరిస్థితి వర్ణనాతీతం. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలకు పిల్లలను పంపించేందుకు తల్లిదండ్రులు జంకుతున్నారు. చదువులు భయాందోళన మధ్య కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన పాఠశాల భవనం అసంపూర్తిగా దర్శనమిస్తున్నది. నిర్మాణం పూర్తి చేయాలని గతపాలకుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకున్న పాపన పోలేదని స్థానికులు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదాలు సంభవించేకముందే నిధులు మంజూరు చేసి నిర్మాణ దశలో ఉన్న భవనం మరమ్మతు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



స్లాబ్‌కు రంధ్రం పడిన దృశ్యం



అసంపూర్తిగా ఉన్న భవనం

10 నుంచి ఆటల పోటీలు

ఇంద్రవెల్లి : నాగోబా జాతరను పురస్కరించుకొని పోలీస్ శాఖ, నాగోబా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించే అటల పోటీలను ఈనెల 10 నుంచి ప్రారంభిస్తున్నట్లు నాగోబా యూత్ అధ్యక్షుడు శేగ్‌నాథ్, సలహాదారుడు కోట్నాక్ బారిక్‌రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10న క్రికెట్ పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ నెల 16న కబడ్డీ, వాలీబాల్ అటల పోటీలను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అటలపోటీల్లో అసక్తిగల యువకులు పాల్గొనాలని కోరారు. క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

నార్నూర్‌లో బంద్ విజయవంతం

నార్నూర్ : మహారాష్ట్రలోని జరిగిన సంఘటనకు తీవ్రంగా పరిగణిస్తూ దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో చేపట్టిన బంద్ విజయ వంతమైంది. అంబేద్కర్ యూత్ అసోసియేషన్, సమతా సైనిక్ దళ్, బీఎస్పీ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. వివిధ గ్రామాలను నుంచి దళితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నిరసన తెలిపారు. విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు బంద్‌కు సహకరించాయి. దళితులపై దాడికి కారణమైన వారిని శిక్షించేలా మహారాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని దళిత నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ వంటవార్పు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి బానోత్ గజానంద్‌నాయక్, జాడే నాగోరావ్, చంద్రశేఖర్, ప్రకాశ్, నాందేవ్, ప్రశాంత్, మధుకర్, కేశవ్, సిద్ధార్థ్ సంఘాల నాయకులు ఉన్నారు.

పశువులకు టీకాలు వేయించుకోవాలి



పశువులకు టీకా వేస్తున్న వైద్యురాలు

ఇంద్రవెల్లి : మండలంలోని రైతులు తమ పశువులకు టీకాలను తప్పక వేయించుకోవాలని పశువైద్యురాలు మహేశ్వరి అన్నారు. శనివారం మండలంలోని అందునాయక్‌తండా, ఈశ్వర్‌నగర్, ఏమాయికుంట, అంజీ గ్రామాల్లో పశువైద్యశిబిరాలను నిర్వహించి పశువులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు సూచనలను రైతులు తప్పక పాటించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అనిల్ భూమన్న, రాజేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పంట నష్టం చెల్లించాలి



మాట్లాడుతున్న నాయకులు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బీజేపీ కిసార్‌మోర్చా కాటం రవీందర్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలపై ఫిబ్రవరి నెలలో రైతు పోరాట గర్జన నిర్వహిస్తున్నామన్నారు. ఏజెన్సీలో అడవి పందుల ద్వారా చేతి కచ్చె పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సోలార్‌తో కూడిన కంచెను అధికారులు రైతులకు అందించాలన్నారు. ప్రతి పంటపై రైతులకు 500 బోనస్ అందించాలని కోరారు. జిల్లాలో పంటలు ఎక్కువగా నష్టం ఉన్నందున ఆదిలాబాద్‌ను కరువు ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. సమావేశంలో నాయకులు కొండేరి రమేశ్, బండారి వెంకటేశ్, రాజశేఖర్, సంతోష్, శ్రీకాంత్, రాజన్న ఉన్నారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి



రోడ్డును పరిశీలిస్తున్న అధికారి

ఇంద్రవెల్లి : మండలంలోని మల్లాపూర్ గ్రామం నుంచి కెస్లాపూర్ నాగోబా ఆలయం వరకు రూ. 84 లక్షలతో నిర్మాణం చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాసన్‌స్వామి అన్నారు. శనివారం మండలంలోని కెస్లాపూర్ నాగోబా జాతరను పురస్కరించుకొని ఐటీడీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. మల్లాపూర్ గ్రామం నుంచి కెస్లాపూర్ నాగోబా ఆలయం వరకు నిర్మాణం చేపడుతున్నా బీటీ రోడ్డును పరిశీలించి, నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 16న మెస్రం వంశీయులు నాగోబాకు నిర్వహించే మహాపూజలతో ప్రారంభంకానున్న నాగోబా జాతర సందర్భంగా 84లక్షలతో కొత్తరోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టు నాణ్యత పాటించాలన్నారు. కెస్లాపూర్ గ్రామం నుంచి నాగోబా ఆల యం వరకు రూ. 66లక్షలతో బీటీరోడ్డు నిర్మాణం పనులను త్వరలోనే చేపడుతామన్నారు. ఆయన వెంట ఐటీడీఏ డీఈ తానాజీ, ఏఈ సుధాకర్, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్ ఉన్నారు.

అటవీ భూములపై సర్వే చేయాలి



మాట్లాడుతున్న ఆర్డీవో

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : అటవీ భూములపై అటవీశాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని ఉట్నూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో అటవీశాఖ, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని ఉట్నూర్ మండలంలో 52 వేల ఎకరాలు, నార్నూర్ మండలంలో 48వేల ఎకరాలు, ఇంద్రవెల్లి మండలంలో 47వేల ఎకరాలు, గాదిగూడ మండలంలో 62 వేల ఎకరాల భూమి ఉందని గుర్తించామన్నారు. సర్వే చేస్తున్నప్పుడు భూముల్లో ఏ రైతు వ్యవసాయం చేస్తున్నారో పేర్లు నమోదు చేయాలన్నారు. ఉట్నూర్ ఎల్‌డీసీ చిత్రు, వివిధ మండలాల తహసీల్దార్లు, ఎఫ్ఆర్‌వోలు, వీఆర్‌వోలు ఉన్నారు.

రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : రైతులకు ప్రభుత్వం అన్ని రకాల సబ్సిడీ పరికరాలు అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్‌రావు అన్నారు. శనివారం మండలంలోని నర్సాపూర్-బీ గ్రామంలో రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లర్లను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందన్నారు. భూ రికార్డుల ప్రక్షాళన, రైతులకు ఎరువులు, విత్తనాలకు డబ్బులు అందజేత లాంటి సూపర్ పథకాలతో ప్రభుత్వం దూసుకుపోతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖల అధికారి శేషునారాయణ, మాజీ ఎంపీపీ రాము, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూజారి శివాజీ ఉన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : గిరిజన గ్రామాల్లో మరుగుదొడ్లు నిర్మించుకోవాలని కొలాం పీవీటీజీ మహిళా డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నిబాయి అన్నారు. శనివారం మండలంలోని దంతన్‌పల్లి గ్రామంలో గిరిజన మహిళలకు స్వచ్ఛభారత్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సహాయం పొందుతూ ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. మరుగుదొడ్ల వాడకంతో వ్యాధులకు దూరంగా ఉండవచ్చన్నారు. ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలపై గిరిజన బాషలలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కొలాం సేవా సంఘం రాష్ట్ర నాయకుడు మడావి మాణిక్‌రావు, గిరిజనులు ఉన్నారు.

సామాజిక సేవలో ముందుండాలి

- తహసీల్దార్ అతీకొద్దీన్
- కప్పర్‌దేవిపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

తలమడుగు : విద్యార్థులు చదువుతో పాటు సామాజిక సేవలో ముందుండాలని తహసీల్దార్ అతీకొద్దీన్ అన్నారు. శనివారం మండలంలోని కప్పర్‌దేవి గ్రామపంచాయతీ పరిధిలోని మందగూడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. జాతీయ సేవ పథం ద్వారా గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు. వారం రోజుల పాటు గ్రామంలోనే ఉండి విద్య, వైద్యంతో పాటు వివిధ ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్సై సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ కుమార్, గ్రామ పటేల్ దాంజీ, హన్మండ్లు, ఎన్ఎస్ఎస్ ప్రత్యేకాధికారి సంతోష్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

మినరల్‌వాటర్ ప్లాంటు ప్రారంభం

భీంపూర్ : మండలంలోని కరంజి(టి)లో శనివారం మినరల్ వాటర్ ప్లాంటును సర్పంచి ఎం.లక్ష్మి, ఎంపీటీసీ మంగళ, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జి.స్వాతిక ప్రారంభించారు. బాల వికాస సంస్థ కోర్డినేటర్ మోహన్ రెడ్డి, హెచ్‌ఎం అజయ్, ఉపాధ్యాయులు భూమన్న, గోవింద్, ఆత్మ డైరెక్టర్ జి.నరేందర్, రైతు సమితి జిల్లా సభ్యుడు ఎం.కల్చాప్‌యాదవ్, ఆకటి నరేందర్‌రెడ్డి, వీడీసీ ప్రతినిధులు సతీశ్ యాదవ్, ఆకటి రామారెడ్డి, నర్సిములు యాదవ్, రెడ్డి రమేశ్, కొడిమెల దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు గోసంపల్లెలో సత్యసాయినగర సంకీర్తన

ఉమ్మడి జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తుల రాక

ఖానాపూర్: మండలంలోని గోసంపల్లె గ్రామంలో ఆదివారం ఉదయం పుట్టపర్తి శ్రీస త్యసాయిబాబాను స్తుతిస్తూ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి మండల కన్వీనర్ చిక్యాల రత్నాకర్‌రావ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గోసంపల్లె గ్రామంలో సాయినగర సంకీర్తన, అనంతరం సాయి ప్రవచనాలు, భజనలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. బెల్లంపల్లి, ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరు అవుతున్నారని రత్నాకర్‌రావ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

రైతులకు బాసటగా నిలవడమే ప్రభుత్వ ధ్యేయం

- ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- మార్కెట్‌యార్డులో కందుల కొనుగోళ్లు ప్రారంభం

ఖానాపూర్: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఖానాపూర్ శాసన సభ్యురాలు అజ్మీరా రేఖాశ్యాం నాయక్ అన్నారు. శనివారం ఆమె ఖానాపూర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కందుల కొనుగోళ్లను ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ ద్వారా కందులను కొనుగోలు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల పాటు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదే అన్నారు. ఎకరానికి రూ. 4 వేలు ఇవ్వనున్నారన్నారు. కందులకు క్వింటాలుకు రూ.400 వరకు ధర పెంచారన్నారు. గతంలో క్వింటాలుకు రూ.5050 ధర ఉంటే ఈసారి రూ.5450 అయిందన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా వచ్చే సంవత్సరం శ్రీరాంసాగర్‌కు నీటి పంపింగ్ జరిగేలా పనులు సాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి ఎకరాలకు సాగునీరందుతుందని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, ఎంపీపీ ఆకుల శోభారాణి, జడ్పీటీసీ తాళ్లపెల్లి సునీత, సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ, ఆత్మ కమిటీ చైర్మన్ డి. రాజారెడ్డి, రైతు సమన్వయ సమితి ఖానాపూర్, తిమ్మాపూర్, కడెం మండలాల కన్వీనర్లు పుప్పాల గజేందర్, కడార్ల గంగనర్సయ్య, హపావత్ రాజేందర్, మాజీ జడ్పీటీసీ రాథోడ్ రామూనాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఐల్నేని అశోక్, శంకర్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేందర్‌గౌడ్, నాయకులుసంతోష్, మైనార్టీ విభాగం అధ్యక్షుడు సయ్యద్ ఫయాం, పట్టణ అధ్యక్షుడు షేక్ షకీల్, ఇర్ఫాన్, వార్డు మెంబర్ పరిమి సురేశ్, ట్రేడర్ లక్ష్మణ్, మార్కెట్ కార్యదర్శి ఇర్ఫాన్, పీఏసీఎస్ సీఈవో భూమి ఆశన్న, మార్కెట్ సిబ్బంది రవీందర్‌రెడ్డి, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఖానాపూర్‌లో కందుల కొనుగోళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్

సంక్షేమ పథకాలతోనే టీఆర్ఎస్‌లో చేరికలు



పార్టీలో చేరినవారికి కండువా వేస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

పెంబి: అధికార టీఆర్ఎస్‌లోకి వలసలు జోరందుకున్నాయి. మందపల్లి, నాగాపూర్‌లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు, సంఘాల పువకులు శనివారం ఎమ్మెల్యే రేఖానాయక్ సమక్షంలో పెద్ద ఎత్తున గులాబీ పార్టీలో చేరారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు మడ భీమన్న, శంకర్, చిక్కుళ్ల రమేశ్, చాడ సంతోష్, చాబంతి భీమలింగు, బోసు శంకర్, హన్మంతు, సాయిలు, నాగరాజు, యువకులకు కండువా కప్పి టీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గులాబీ గూటికి చేరుతున్నారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, రైతులకు వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్‌ను అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మందపల్లిలోని పల్మేర్గు వాగుపైన మినీ బ్యారేజ్ ఏర్పాటు చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం పెంబి ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వం అందజేస్తున్న దోమ తెరలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల శోభారాణి, జడ్పీటీసీ తాళ్లపల్లి సనీత, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుప్పాల శంకర్, ప్రధాన కార్యదర్శి భూమాగౌడ్, సర్పంచ్ కున్సోత్ రమేశ్, ఎంపీటీసీలు ఆరే రాజేందర్, ఆశ్వక్, తహసీల్దార్ నూనే ప్రభాకర్, వీఆర్వో రాజేందర్, నాయకులు టేకం భీంరావ్, ఎల్లయ్య, సూదుల శంకర్, చేర్పూరి సుధాకర్, ఐదు విజేందర్, సొన్న రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

పెంబి: రాజోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీఆర్ఎస్ నాయకులు పనిచేయాలని మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో శనివారం మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ పర్యటించారు. కార్యకర్తలు,ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరుతున్నాయో లేదో ఆరా తీశారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మందపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలను మాజీ ఎంపీ పరామర్శించారు.వారి కుటుంబాలను ఓదార్చి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ సల్లా రామేశ్వర్‌రెడ్డి, నాయకులు ఆకుల శ్రీనివాస్, సల్లా నరేందర్‌రెడ్డి, జగన్ రావ్, పి.లక్ష్మీనారాయణ, సుధాకర్ గౌడ్, వెంకగౌడ్, లాలు, సుంచు భూమన్న, నర్సారెడ్డి, సుమన్ తదితరులు ఉన్నారు

కడెంలో..

కడెం : పెద్దూర్ తాండ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు ఇస్లావత్ శేఖర్, సుధాకర్ తండ్రి ఇస్లావత్ భిక్యా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం వారి కుటుంబాన్ని పార్లమెంట్ మాజీ సభ్యుడు రాథోడ్ రమేశ్ పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మరో టీఆర్ఎస్ నాయకుడు ఇస్లావత్ మోహన్‌నాయక్ కొంతకాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా, ఆయనను పరామర్శించారు. మోహన్‌నాయక్‌కు అవసరమైన శస్త్రచికిత్సను చేయిస్తానని భరోసానిచ్చారు. ఆయనవెంట నాయకులు కోల శ్రీనివాస్, పురపాటి శ్రీనివాస్‌రెడ్డి, గొస్కుల మల్లేశ్, గడప దేవరాజు, గబాల్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



మందపల్లిలో సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్

అర్చకుల అభ్యున్నతికి సర్కారు కృషి

బాసర : ప్రభుత్వం రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకుల అభ్యున్నతికి కృషి చేస్తోందని రాష్ట్ర అర్చక సమాఖ్య అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ అన్నారు. శనివారం బాసర ఆలయంలో నిర్మల్ జిల్లా అర్చక కమిటీ నియమాకం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం ధూప, దీప నైవేద్యం కింద అర్చకులకు రూ. 6వేల వేతనం అందిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు 2015 పీఆర్సీ జీవో నంబర్ 577 ప్రకారం 5625 మంది అర్చకులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున 2014 వరకు ఎవరైతే నియమితులయ్యారో వారికి మాత్రమే 2015 పీఆర్సీ వర్తిస్తుందన్నారు. 2014 తర్వాత నియామకమైన అర్చక ఉద్యోగులకు ధార్మిక పరిషత్తు ద్వారా వేతనాలు అందిస్తారని తెలిపారు. ఆదిలాబాద్‌లో వంద, నిర్మల్‌లో వంద దేవాలయాలు ధూప దీప నైవేద్యం కింద రాబోతున్నాయని చెప్పారు. కొంత మంది వ్యక్తులు అర్చక, ఉద్యోగ జేఏసీ పేరిట సంఘాలు ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని, అర్చక ఉద్యోగులను పక్క దోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం కేసీఆర్ దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్న తరుణంలో ఇలాంటివి చేయడం సబబు కాదని హితవు పలికారు. అర్చకులు ప్రవీణ్ మహరాజ్, అచ్యుత్ మహరాజ్, మదన్ దీక్షిత్ ఉన్నారు.

అర్చక సమాఖ్య కార్యవర్గం ఎన్నిక

శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శనివారం నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల అర్చక సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డీ మదన్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా గణేశ్ సావర్కర్, ప్రధాన కార్యదర్శిగా మురళీశ్రోతి ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్ర శర్మ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు రాష్ట్ర అధ్యక్షుడు ఉపేంద్ర నియామక పత్రాన్ని అందజేసి సన్మానించారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

Endowment policy

- It runs only for a limited period or up to a particular is the policy money becomes due at the end of the period ossified in the policy any case however the accused dies before the specified time the policy money is paid at the time of death the Premium have to be paid till the date of maturity the timer time when the policy becomes payable this type of life policy convince the advantages of investment for old age with that of protection for the accused family in the event of his premature death under pure endowment policy the policy money becomes payable only if I should services the endowment terms if he died before the endowment I'm nothing is payable.

What are the merits of road transport?



K. NARESH GOUD
COMMERCE
Sr. FACULTY
HYDERABAD
9542564256



INTER SPECIAL Sr. COMMERCE

Powers and functions of IRDA

1. Protection of interest of policyholders in matters concerning assigning a policy nomination by policyholders insurable interest settlement of Insurance claim surrender value of policy and other terms and conditions of contract of insurance.
2. Specifying the request qualifications and practical training for insurance intermediate or agents.
3. Specifying the code of conduct for surveyors and loss assessors.
4. Promoting efficient in the conduct of insurance business.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a sports club Naziabad.**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Donations To Legacies To Entrance Fee To Life membership fee To Sports income To Sundries To Sale of old newspapers	15000 50000 10000 5000 3000 17000 5000 500	By Land By Building By Furniture By Sports material By Sports expenditure By General expenses and maintenance By Balance c/d	10000 40000 10000 5000 6000 4000 28000
	105000		105000

Additional information:

1. Capitalize 50% of the donations, legacies, entrance fee and life membership fee.
2. Subscriptions still outstanding amount to 5000.
3. Depreciate sports material by 10%.

Income and expenditure a/c

Expenditure	AMT	income	AMT
To General expenses To Sports expenditure To Ground expenses and maintenance To Sports material depreciation 5000X10/100 To Surplus	1000 6000 4000 500 63500	By Subscriptions (15000+5000) By Donations 50% To Legacies 50% To Life membership fee50% To Entrance fee 50% By Sports income By Sundries By Sale of old newspapers	20000 25000 5000 1500 2500 17000 5000 500
	76500		76500

5. Promoting and regulating professional organisations connected with the insurance free insurance business leveling fee and other charges for carrying out the purposes of IRDA Act.
6. Calling for information from undertaking inspection of conducting enquiries and litigations including audit of Insurers, insurance intermediates and other organisations connected with the insurance business.
7. Regulating investment of funds by insurance companies regulating maintenance of margin of solvency.
8. Adjudication of disputes between insurers and intermediaries or insurance intermediaries.
9. Supervising The functioning of the trash advisory committee.
10. Exercising search other powers as may be prescribed.

- **What are the merits and demerits of road transport?**
This is the ancient form of transport event today it remains the commonest form of transport

Merits

1. **Cheapness**
   - All forms of animal driven and man and motor driven transport are cheaper compared to the other forms on account of less maintenance expenses of the way the lying and maintenance expenses roads are the responsibility of the state.
2. **Safety**
   - Damage due to the handling of goods to lessen this form of transport.
3. **Flexibility**
   - Disadvantages could be climate only by road transport it may go near to near place of loading and delivery the goods at the place of use that to do services is one of the most attractive feature of road transport.

Demerits

1. **Irregular operation**
   - Most of the transporting System Operating on road or not coordinated therefore they play according to their convenience.
2. **Limited carrying capacity**
   - Limited load carrying capacity is one of the drawbacks of road transport there is a limit beyond which they cannot carry.
3. **Slow speed**
   - Speech is an Essential elements in marketing of goods and services especially in the present day comparative market the rule of first come first succeed applies.
4. **Rates**
   - The rate structure is obtained oscillating in character hence it creates problems for companies that consider permanency of physical distribution cost a Prestige.

Mixed policy

- It is also known as time and voyage policy is Dev sheets to ensure the object matter on a particular voyage for a specific period of time is it may be insured for you voyage between Chennai to Tokyo for a period of 6 months under a mixed policy.

- **From the following recipes and payments accounts prepare income and expenditure account of a Sri kala nilayam medak as on 31/03/2015**

RECEIPTS AND PAYMENTS A/C

RECEIPTS	AMT	PAYMENTS	AMT
To Subscriptions To Entertainment receipts To Sale of old furniture (Book value : 200) To Donations	4000 2080 120 3000	By Salaries By Entertainment expenses By General expenses By Investments By Printing By Furniture By Balance c/d	3000 1600 600 2000 1400 600 600
	9800		9800

Additional information:

1. Outstanding salaries 500.
2. Subscriptions still outstanding amount to 500.
3. Depreciate Furniture by 10%.

Income and expenditure a/c

Expenditure	amt	income	amt
To Salaries (3000+500) To Entertainment expenses To General expenses To printing To DEP on furniture (600X10/100) To loss of old furniture sold(200-120)	3500 1600 600 1400 60 80	By Subscriptions (4000+1000) By Entertainment receipts By Deficit	5000 2080 160
	7240		7240



మొదటి బహుమతి అందుకుంటున్న స్ఫూర్తి



ద్వితీయ బహుమతి అందుకుంటున్న సుప్రియ



తృతీయ బహుమతి అందుకుంటున్న మమత



కన్సొలేషన్ బహుమతి అందుకుంటున్న వనిత

ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు, విద్యార్థులు



రంగుల హరివిల్లు

- 'నమస్తే తెలంగాణ' ముగ్గుల పోటీకి అపూర్వ స్పందన
- భారీగా తరలివచ్చిన ఆడపడుచులు
- జిల్లా కేంద్రంలో అలరించిన రంగవల్లులు
- కిటకిటలాడిన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం
- విజేతలకు బహుమతుల ప్రదానం

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో సాయి వైకుంఠ ట్రస్టు సౌజన్యంతో శనివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన లభించింది. ఈ పోటీలకు మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ సృజనాత్మకతను రంగ వల్లుల్లో చూపించారు. ఉదయం 9 గంటల నుంచి క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మహిళలు పేర్లను నమోదు చేయించుకున్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ పోటీల్లో 76 మంది పాల్గొన్నారు. ఒకరిని మించి మరొకరు పోటీ పడి ముగ్గులు వేశారు. దీంతో క్రీడా ప్రాంగణం కిటకిటలాడింది. వేసిన ముగ్గులను సాయివైకుంఠ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ పరిశీలించారు. ఆ తర్వాత టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి, బీసీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు సురేఖ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ముగ్గులను ఎంపిక చేశారు. ప్రథమ విజేతకు ₹5 వేలు, ద్వితీయ విజేతకు ₹3 వేలు, తృతీయ విజేతకు ₹2 వేలు, మరో ముగ్గురికి రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మిగతా 70 మందికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పట్టణానికి చెందిన స్ఫూర్తి ప్రథమ బహుమతి పొందగా.. ఆదిలాబాద్ మండలం లాండసాంగ్వీ గ్రామానికి చెందిన సుప్రియకు రెండో బహుమతి దక్కింది. పట్టణానికి చెందిన మమతకు మూడో బహుమతి, పట్టణానికి చెందిన శ్రీదేవి, వంకిల, వనిత ప్రోత్సాహక బహుమతులను కైవసం చేసుకున్నారు. మిగతా 70 మందికి కాన్సొలేషన్ బహుమతులు అందజేశారు.



సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుదాం..

ఆధునిక యుగంలో తరతరాలుగా వస్తున్న సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుదామని ముగ్గుల పోటీలకు హాజరైన ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష అన్నారు. వంటింటికే పరిమితమయ్యే మహిళల సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు దోహద పడుతాయన్నారు. 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో సాయివైకుంఠ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన ముగ్గుల పోటీకి ఇంత మంది హాజరు కావడం గర్వకారణమన్నారు. ఈ ముగ్గుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సామాజిక దృక్ఫథాన్ని వ్యక్త పర్చవచ్చని అన్నారు. అనంతరం సాయివైకుంఠ ట్రస్టు చైర్మన్ డా.రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ 'నమస్తే తెలంగాణ' దినపత్రిక చేపట్టిన ఈ ముగ్గుల పోటీకి సహకరించేందుకు అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 'నమస్తే తెలంగాణ' పత్రికకు అభిమానులు పెరుగుతున్నారని, ఎల్లవేళలా సంస్థ బలోపేతానికి తనవంతుగా సహకరిస్తానన్నారు. ముగ్గుల పోటీల స్పాన్సర్ డాక్టర్ రవి కిరణ్ యాదవ్ సతీమణి వాణి, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రఘునాథ్ రావు, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్ల రమాకాంత్, ఆర్సీ ఇన్‌చార్జి ఎం.గణేశ్, ఏడీవీటీ జిల్లా ఇన్‌చార్జి అగ్గు మల్లయ్య, సురేశ్, సర్క్యులేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది గాజారి మహేశ్, పసుపుల అజయ్, సంకావార్ దత్తు, కిల్లారే వినోద్, గోడం గంగారాం, సల్మాన్‌ఖాన్, నరేందర్, రమేశ్ యాదవ్, రవికాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న డాక్టర్ రవి కిరణ్ యాదవ్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనీష



ముగ్గును పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు



ముగ్గును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్





కన్సొలేషన్ బహుమతులను ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనీష, సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ సతీమణి వాణి



మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి



ముగ్గులను తిలకించేందుకు వచ్చిన మహిళలు

ఆనందంగా ఉంది..



'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది. మహిళలను ప్రోత్సహించే ఈ ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయి. ముంగిట్లోనే కాకుండా పోటీల్లో పాల్గొనడంతో నలుగురిలో గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉంటుంది.

- స్ఫూర్తి, ప్రథమ బహుమతి, ఆదిలాబాద్.

బహుమతి వస్తుందని అనుకోలేదు..



మొదటిసారి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న బహుమతి వస్తుందని అనుకోలేదు. రెండో బహుమతి పొందడంతో సంతోషంగా ఉంది. అంతరించి పోతున్న సంస్కృతిని కాపాడేందుకు 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ద్వారా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం.

- సుప్రియ, ద్వితీయ బహుమతి, అర్లి.

సంతోషంగా ఉంది..



ముగ్గుల పోటీలో ద్వితీయ బహుమతి పొందడం సంతోషంగా ఉంది. 'నమస్తే తెలంగాణ' ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడంతో సంస్కృతిని గుర్తు చేసింది. మహిళల కోసం సాయి వైకుంఠ ట్రస్టు ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి.

- మమత, మూడో బహుమతి, ఆదిలాబాద్.

వచ్చే సారి మొదటి బహుమతి సాధిస్తా..



ముగ్గుల పోటీలతో పోటీతత్వం పెరిగింది. మొదటి బహుమతి వస్తుందని అనుకున్నా. కన్సొలేషన్ బహుమతి వచ్చింది. వచ్చే ఏడాది 'నమస్తే తెలంగాణ' నిర్వహించే ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సాధిస్తా.

- శ్రీదేవి, కన్సొలేషన్ బహుమతి, భుక్తాపూర్.

ముగ్గుల పోటీలు సంస్కృతిని గుర్తు చేస్తాయి..



మారుతున్న కాలానికి అనుగుణంగా పాశ్చాత్య సంస్కృతిలో ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీలు మన సంస్కృతిని గుర్తు చేస్తాయి. 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ద్వారా ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉంది. మొదటిసారి పోటీల్లో పాల్గొన్నా. కన్సొలేషన్ బహుమతి పొందడం సంతోషంగా ఉంది.

- వంకిల, కన్సొలేషన్ బహుమతి, ఆదిలాబాద్.

నిర్వహణ అభినందనీయం..



సంస్కృతీ సంప్రదాయాలను గుర్తు చేసుకొనేందుకు సంక్రాంతి పండుగ నేపథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి.

- వనిత, కన్సొలేషన్ బహుమతి, ఆదిలాబాద్.

రంగుల హరివిల్లు


మొదటి బహుమతి అందుకుంటున్న స్ఫూర్తి


ద్వితీయ బహుమతి అందుకుంటున్న సుప్రియ


తృతీయ బహుమతి అందుకుంటున్న మమత


కన్సొలేషన్ బహుమతి అందుకుంటున్న వనిత


ముగ్గులు వేస్తున్న మహిళలు, యువతులు, విద్యార్థులు

- 'నమస్తే తెలంగాణ' ముగ్గుల పోటీకి అపూర్వ స్పందన
- భారీగా తరలివచ్చిన ఆడపడుచులు
- జిల్లా కేంద్రంలో అలరించిన రంగవల్లులు
- కిటకిటలాడిన ఇందిరా ప్రియదర్శిని స్టేడియం
- విజేతలకు బహుమతుల ప్రదానం

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో సాయి వైకుంఠ ట్రస్టు సౌజన్యంతో శనివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలకు అపూర్వ స్పందన లభించింది. ఈ పోటీలకు మహిళలు, యువతులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తమ సృజనాత్మకతను రంగ వళ్లుల్లో చూపించారు. ఉదయం 9 గంటల నుంచి క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మహిళలు పేర్లను నమోదు చేయించుకున్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ పోటీల్లో 76 మంది పాల్గొన్నారు. ఒకరిని మించి మరొకరు పోటీ పడి ముగ్గులు వేశారు. దీంతో క్రీడా ప్రాంగణం కిటకిటలాడింది. వేసిన ముగ్గులను సాయివైకుంఠ ట్రస్టు చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ పరిశీలించారు. ఆ తర్వాత టీజీవో జిల్లా ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి, బీసీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయురాలు సురేఖ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ముగ్గులను ఎంపిక చేశారు. ప్రథమ విజేతకు ₹5 వేలు, ద్వితీయ విజేతకు ₹3 వేలు, తృతీయ విజేతకు ₹2 వేలు, మరో ముగ్గురికి రూ.500 చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. మిగతా 70 మందికి కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో పట్టణానికి చెందిన స్ఫూర్తి ప్రథమ బహుమతి పొందగా.. ఆదిలాబాద్ మండలం లాండసాంగ్వీ గ్రామానికి చెందిన సుప్రియకు రెండో బహుమతి దక్కింది. పట్టణానికి చెందిన మమతకు మూడో బహుమతి, పట్టణానికి చెందిన శ్రీదేవి, వంకిల, వనిత ప్రోత్సాహక బహుమతులను కైవసం చేసుకున్నారు. మిగతా 70 మందికి కాన్సొలేషన్ బహుమతులు అందజేశారు.



సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుదాం..

ఆధునిక యుగంలో తరతరాలుగా వస్తున్న సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుదామని ముగ్గుల పోటీలకు హాజరైన ముఖ్య అతిథులు మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష అన్నారు. వంటింటికే పరిమితమయ్యే మహిళల సృజనాత్మకత వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు దోహదపడుతాయన్నారు. 'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో సాయివైకుంఠ ట్రస్టు సౌజన్యంతో నిర్వహించిన ముగ్గుల పోటీకి ఇంత మంది హాజరు కావడం గర్వకారణమన్నారు. ఈ ముగ్గుల్లో మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సామాజిక దృక్పథాన్ని వ్యక్త పర్చవచ్చని అన్నారు. అనంతరం సాయివైకుంఠ ట్రస్టు చైర్మన్ డా.రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ 'నమస్తే తెలంగాణ' దినపత్రిక చేపట్టిన ఈ ముగ్గుల పోటీకి సహకరించేందుకు అవకాశం వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. 'నమస్తే తెలంగాణ' పత్రికకు అభిమానులు పెరుగుతున్నారని, ఎల్లవేళలా సంస్థ బలోపేతానికి తనవంతుగా సహకరిస్తానన్నారు. ముగ్గుల పోటీల స్పాన్సర్ డాక్టర్ రవి కిరణ్ యాదవ్ సతీమణి వాణి, నమస్తే తెలంగాణ స్టాఫ్ రిపోర్టర్ బి.రఘునాథ్ రావు, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ పిట్ల రమాకాంత్, ఆర్సీ ఇన్‌చార్జి ఎం.గణేశ్, ఏడీవీటీ జిల్లా ఇన్‌చార్జి అగ్గ మల్లయ్య, సురేశ్, సర్క్యులేషన్ ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది గాజారి మహేశ్, పసుపుల అజయ్, సంకావార్ దత్తు, కిల్లారే వినోద్, గోడం గంగారాం, సల్మాన్‌ఖాన్, నరేందర్, రమేశ్ యాదవ్, రవికాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.


ముగ్గులను పరిశీలిస్తున్న డాక్టర్ రవి కిరణ్ యాదవ్


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనీష


ముగ్గును పరిశీలిస్తున్న న్యాయ నిర్ణేతలు


ముగ్గును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



కన్సొలేషన్ బహుమతులను ప్రదానం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనీష, సాయి వైకుంఠ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ సతీమణి వాణి


మాట్లాడుతున్న బీసీ కార్పొరేషన్ సూపరింటెండెంట్ భాగ్యలక్ష్మి


ముగ్గులను తిలకించేందుకు వచ్చిన మహిళలు

ఆనందంగా ఉంది..



'నమస్తే తెలంగాణ' ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో మొదటి బహుమతి పొందినందుకు ఎంతో ఆనందంగా ఉంది. మహిళలను ప్రోత్సహించే ఈ ముగ్గుల పోటీలు ఎంతో ఉత్సాహాన్ని కలిగించాయి. ముంగిట్లోనే కాకుండా పోటీల్లో పాల్గొనడంతో నలుగురిలో గుర్తింపు లభించడం ఎంతో ఆనందంగా ఉంటుంది.

- స్ఫూర్తి, ప్రథమ బహుమతి, ఆదిలాబాద్.

బహుమతి వస్తుందని అనుకోలేదు..



మొదటిసారి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న బహుమతి వస్తుందని అనుకోలేదు. రెండో బహుమతి పొందడంతో సంతోషంగా ఉంది. అంతరించి పోతున్న సంస్కృతిని కాపాడేందుకు 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ద్వారా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం.

- సుప్రియ, ద్వితీయ బహుమతి, అర్లి.

సంతోషంగా ఉంది..



ముగ్గుల పోటీలో ద్వితీయ బహుమతి పొందడం సంతోషంగా ఉంది. 'నమస్తే తెలంగాణ' ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడంతో సంస్కృతిని గుర్తు చేసింది. మహిళల కోసం సాయి వైకుంఠ ట్రస్టు ద్వారా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలి.

- మమత, మూడో బహుమతి, ఆదిలాబాద్.

వచ్చే సారి మొదటి బహుమతి సాధిస్తా..



ముగ్గుల పోటీలతో పోటీతత్వం పెరిగింది. మొదటి బహుమతి వస్తుందని అనుకున్నా. కన్సొలేషన్ బహుమతి వచ్చింది. వచ్చే ఏడాది 'నమస్తే తెలంగాణ' నిర్వహించే ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి సాధిస్తా.

- శ్రీదేవి, కన్సొలేషన్ బహుమతి, భుక్తాపూర్.

ముగ్గుల పోటీలు సంస్కృతిని గుర్తు చేస్తాయి..



మారుతున్న కాలానికి అనుగుణంగా పాశ్చాత్య సంస్కృతిలో ఇలాంటి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీలు మన సంస్కృతిని గుర్తు చేస్తాయి. 'నమస్తే తెలంగాణ' దినపత్రిక ద్వారా ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉంది. మొదటిసారి పోటీల్లో పాల్గొన్నా. కన్సొలేషన్ బహుమతి పొందడం సంతోషంగా ఉంది.

- వంకిల, కన్సొలేషన్ బహుమతి, ఆదిలాబాద్.

నిర్వహణ అభినందనీయం..



సంస్కృతీ సంప్రదాయాలను గుర్తు చేసుకొనేందుకు సంక్రాంతి పండుగ నేపథ్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి.

- వనిత, కన్సొలేషన్ బహుమతి, ఆదిలాబాద్.

49. ప్రపంచ మానవాభివృద్ధి సూచీలో చివరి స్థానంలో ఉన్న దేశం?
1) సియెర్రాలియోన్ 2) లిబియా
3) ఇథియోపియా 4) సూడాన్

50. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఎన్నో అంతర్జాతీయ సమావేశం నిర్వహించనున్నారు?
1) 40 2) 42 3) 43 4) 48

51. వరల్డ్ బుక్‌ఫెయిర్ జనవరి 6 నుంచి 14 వరకు ఏ నగరంలో జరుగుతున్నది?
1) హైదరాబాద్ 2) కోల్‌కతా 3) న్యూఢిల్లీ 4) పాట్నా

52. దేశంలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు జాతీయ పౌష్టికాహార మిషన్ (ఎన్ఎన్ఎం)ను ఏర్పాటుచేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి మూడేండ్లకు రూ. 9046.17 కోట్లు కేటాయించింది. అయితే ఎన్ఎన్ఎం ఏర్పాటు నిర్ణయాన్ని కేంద్రం ఎప్పుడు తీసుకుంది?
1) 2017, డిసెంబర్ 1 2) 2017, నవంబర్ 1
3) 2017, సెప్టెంబర్ 1 4) 2017, అక్టోబర్ 1

53. 2022లో 39వ జాతీయ క్రీడలకు ఆతిథ్యం ఇవ్వనున్న రాష్ట్రం?
1) పశ్చిమబెంగాల్ 2) కేరళ 3) బీహార్ 4) మేఘాలయ

54. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ ముసాయిదాను విడుదల చేసిన రాష్ట్రం?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) అసోం
3) హిమాచల్‌ప్రదేశ్ 4) బీహార్

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించినవారు?

కరెంట్ అఫైర్స్ & జీకే

1. రాష్ట్ర ఆర్థిక సంఘం తొలి చైర్మన్ ?
1) నిరంజన్‌రెడ్డి 2) రాజేశంగౌడ్
3) ఎం చెన్నయ్య 4) శ్రీనివాస్

2. 84వ రంజీ ట్రోఫీ విజేత విదర్భ, రన్నరప్ ఢిల్లీ. అయితే ఢిల్లీ జట్టు ఎన్నిసార్లు రంజీ ట్రోఫీ విజేతగా నిలిచింది?
1) ఆరు 2) 7 3) 8 4) 9

3. కింది వాటిలో 1934-35 మధ్య ఏ టోర్నీ ప్రారంభమైంది?
1) సంతోష్ 2) రంజీ
3) విజయ్‌హజారే 4) దులీప్

4. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 2018, జనవరి 1 నుంచి వ్యాట్ అమలులోకి వచ్చింది. మన దేశంలోని హర్యానా రాష్ట్రంలో వ్యాట్ ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
1) 2003 2) 2004 3) 2005 4) 2006

5. స్వచ్ఛ భారత్ మిషన్ బహిరంగ మల విసర్జన రహిత నగరంగా హైదరాబాద్‌ను ప్రకటించింది. గతంలో ఈ హోదా ఏయే నగరాలకు దక్కింది?
1) విశాఖపట్నం, ముంబై 2) ముంబై, చెన్నై
3) చెన్నై, కోల్‌కతా 4) ఢిల్లీ, కోల్‌కతా

6. ప్రముఖ గాయని రాధా విశ్వనాథన్ 2018, జనవరి 3న ఏ నగరంలో మృతిచెందారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) హైదరాబాద్ 4) కోల్‌కతా

7. 35 ఏండ్ల తర్వాత సౌదీ అరేబియాలో ఏ సినిమా విడుదల కానున్నది?
1) రోబో 2.0 2) రోబో
3) పద్మావతీ 4) న్యూటన్



8. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోళ్ల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ కమిషన్‌లో సభ్యులు కాని వారు?
1) బీ విద్యాసాగర్ 2) కే నీలాదేవి
3) రామ్‌పాల్‌నాయక్ 4) పైడి నర్సింహ

9. భారత విదేశాంగ శాఖ కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే ఎంపికయ్యారు. గతంలో ఆయన ఏ దేశంలో భారత రాయబారిగా పనిచేశారు?
1) హాంకాంగ్ 2) చైనా
3) జర్మనీ 4) జపాన్

10. భారత్, చైనాల మధ్య 'డోక్లామ్' వివాదం ఎన్ని రోజుల పాటు కొనసాగింది?
1) 55 2) 56 3) 57 4) 58

11. కింది వాటిలో 2018, ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు ఏ సదస్సు జరుగనున్నది?
1) ఐటీ కాంగ్రెస్ 2) బయో ఏషియన్
3) ఖనిజ సంపద 4) పర్యావరణం

12. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏ రోజు నుంచి సరఫరా చేస్తున్నది?
1) 2018, జనవరి 1 2) 2018, జనవరి 2
3) 2018, జనవరి 3 4) 2018, జనవరి 4



13. కింది వాటిలో భీమా కోరెగావ్ అల్లర్లతో సంబంధం ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఉత్తరప్రదేశ్
3) మధ్యప్రదేశ్ 4) రాజస్థాన్

14. భరిపా బహుజన్ మహాసంఘ్ ర్యాలీ కారణంగా కింది వాటిలో ఏ రాష్ట్రంలో అల్లర్లు జరిగాయి?
1) మహారాష్ట్ర 2) కర్ణాటక
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

15. కింది వాటిలో దేశంలో అత్యంత వేగంగా (గంటకు 160 కి.మీ.) నడిచే రైలు ఏది?
1) గతిమాన్ ఎక్స్‌ప్రెస్ 2) తేజస్ ఎక్స్‌ప్రెస్
3) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 4) బంధన్ ఎక్స్‌ప్రెస్

16. కింది వాటిలో కోల్‌కతా- ఢాకా మధ్య నడిచే రైలు ఏది?
1) శతాబ్ది ఎక్స్‌ప్రెస్ 2) బంధన్ ఎక్స్‌ప్రెస్
3) మాతృభూమి 4) కర్మభూమి

17. పీఎస్ఎల్వీ సీ-40 రాకెట్ ద్వారా ఎన్ని ఉపగ్రహాలను అంతరిక్షంలోకి పంపించనున్నారు?
1) 21 2) 31 3) 41 4) 28

18. 105వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ఏ రాష్ట్రంలో నిర్వహించనున్నారు?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) తెలంగాణ 4) మణిపూర్

19. అమెరికా బయట గూగుల్ ఎక్స్‌ప్రెస్ తొలి కేంద్రం ఎక్కడ ప్రారంభించనున్నారు?
1) హైదరాబాద్ 2) విశాఖపట్నం
3) బెంగళూరు 4) మైసూరు

20. సర్కారు దవాఖానలో జన్మించే ఆడపిల్లల సంరక్షణ కోసం 'అదృష్ట లక్ష్మి' కార్యక్రమాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
3) కర్ణాటక 4) తమిళనాడు

21. బొగ్గు కుంభకోణం కేసులో తాత్కాలిక బెయిల్ పొందిన మధుకోడా ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
1) తమిళనాడు 2) ఉత్తరప్రదేశ్
3) జార్ఖండ్ 4) ఛత్తీస్‌గఢ్

22. కింది వారిలో రాష్ట్ర ఆర్థిక సంఘం కార్యదర్శి ?
1) సురేష్ చందా 2) అరవింద్‌కుమార్
3) ఒమర్ జలీల్ 4) దానకిశోర్

23. యునిసెఫ్ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా జనవరి 1న ఎంత మంది శిశువులు జన్మించారు?
1) 3.86 లక్షలు 2) 2.86 లక్షలు
3) 2.70 లక్షలు 4) 2.45 లక్షలు

24. కింది వాటిలో ఏ సంస్థ రాయబారి అడ్రయ్ అజావులా?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెచ్‌వో

25. కింది ఏ సంస్థకు 1965లో నోబెల్ బహుమతి లభించింది?
1) యునిసెఫ్ 2) యునెస్కో
3) యూఎన్‌డీపీ 4) డబ్ల్యూహెటీవో

26. ప్రపంచంలోనే అత్యంత రద్దీ గల ఎయిర్‌పోర్టు ?
1) జాన్ ఎఫ్ కెన్నడి ఎయిర్‌పోర్టు
2) ఇందిరాగాంధీ ఎయిర్‌పోర్టు
3) రాజీవ్‌గాంధీ ఎయిర్‌పోర్టు
4) షార్జా ఎయిర్‌పోర్టు

27. క్రికెట్ మ్యాచ్‌ను ఒకేసారి 50 వేల మంది ప్రేక్షకులు వీక్షించే సామర్థ్యం ఉన్న స్టేడియం ఏది?
1) వడోదర 2) దుబాయ్
3) షార్జా 4) వాంఖడే

28. రాష్ట్ర ప్రభుత్వం ఏ జాతరను జాతీయ జాతరగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది?
1) నాగోబా 2) మేడారం
3) గొల్లగట్టు 4) ఏడుపాయలు

29. చంద్రుడి ఉపరితలంపైకి ఏ దేశం రోవర్‌ను పంపనున్నది?
1) అమెరికా 2) జపాన్
3) జర్మనీ 4) చైనా

30. కేంద్ర ప్రెస్ అకాడమీ చైర్మన్?
1) ఆర్కే మాథుర్ 2) చంద్రకుమార్ మురళీప్రసాద్
3) విశ్వాస్‌కుమార్ 4) అరవింద్‌కుమార్

31. కింది వాటిలో ఏ రెండు దేశాలు 70 ఏండ్ల స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోనున్నాయి?
1) దక్షిణకొరియా, ఉత్తరకొరియా
2) ఉత్తర వియత్నాం, దక్షిణ వియత్నాం
3) నమీబియా, అంగోలా
4) జపాన్, దక్షిణకొరియా


32. 2018లో 23వ వింటర్ ఒలింపిక్స్‌ను ప్యాంగ్‌చాంగ్ పట్టణంలో నిర్వహించనున్నారు. ఇందులో మొత్తం క్రీడాంశాలు ఎన్ని?
1) ఆరు 2) ఏడు 3) ఎనిమిది 4) తొమ్మిది

33. కింది వాటిలో కోకాపేటలో ఏ సామాజికవర్గానికి ప్రత్యేక భవన నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు?
1) గొల్లకురుమ 2) గౌడ
3) బ్రాహ్మణ 4) పద్మశాలి

34. బేటీ బచావో బేటీ పడావో రాష్ట్ర ప్రచారకర్తగా ఎవరు నియమితులయ్యారు?
1) సమంత 2) రకుల్‌ప్రీత్‌సింగ్
3) సానియామీర్జా 4) మిథాలీరాజ్

35. నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో ఏ సంస్థ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది?
1) రైల్వేజోన్ 2) సైనిక్ స్కూల్
3) ఎయిర్‌పోర్టు 4) సాంస్కృతిక పరిషత్

36. రామాయణాన్ని ఉర్దూలోకి అనువదించిన అన్వర్ జలాల్‌పూర్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
1) మధ్యప్రదేశ్ 2) తమిళనాడు
3) ఉత్తరప్రదేశ్ 4) రాజస్థాన్



వేముల సైదులు
జీకే & కరెంట్ అఫైర్స్ నిపుణులు
ఆర్‌సీ రెడ్డి స్టడీ సర్కిల్
హైదరాబాద్



37. కింది వాటిలో సాహిత్యరంగంతో సంబంధం లేని బహుమతి?
1) వ్యాస్ సమ్మాన్ 2) కబీర్ సమ్మాన్
3) కాళిదాసు సమ్మాన్ 4) సుధాకర్ సమ్మాన్

38. కింది వారిలో 2017కు వైద్యరంగంలో నోబెల్ బహుమతి గ్రహీతలతో సంబంధం లేనివారు?
1) జఫ్రిన్ సి ఆల్
2) మైఖేల్ డబ్ల్యూ యంగ్
3) మైఖేల్ రోష్ బాస్ 4) మైఖేల్ బరోస్

39. 2018 ఏప్రిల్ 5 - మే 4 వరకు ఆస్ట్రేలియాలో 21వ కామన్‌వెల్త్ క్రీడలు జరుగనున్నాయి. ఈ టోర్నీలో మొత్తం క్రీడాంశాలు?
1) 19 2) 18 3) 20 4) 21

40. కింది వాటిలో ఏ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య 60 కాదు?
1) అరుణాచల్‌ప్రదేశ్ 2) త్రిపుర
3) నాగాలాండ్ 4) గోవా

41. సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కమిషనర్ డాక్టర్ రాజా సదారాం ఏ జిల్లాకు చెందినవారు?
1) మహబూబ్‌నగర్ 2) జనగామ
3) వరంగల్ 4) భువనగిరి

42. మిస్ వరల్డ్ కిరీటం ఎన్నేండ్ల తర్వాత 2017లో భారత్‌ను వరించింది?
1) 16 2) 17 3) 18 4) 19

43. మానేరు డ్యాం ప్రాజెక్టు ఏ జిల్లాలో ఉన్నది?
1) పెద్దపల్లి 2) కరీంనగర్
3) జగిత్యాల 4) సిరిసిల్ల

44. ప్రపంచంలో తొలిసారి గూడ్స్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ)ని అమలు చేసిన దేశం?
1) జపాన్ 2) జర్మనీ
3) ఫ్రాన్స్ 4) అమెరికా

45. ఏ దేశ అంతరిక్ష పరిశోధన సంస్థ ఏర్పడి 60 ఏండ్లు పూర్తికావస్తున్నాయి?
1) అమెరికా 2) జపాన్
3) ఫ్రాన్స్ 4) యురోపియన్ యూనియన్

46. ట్రిపుల్ తలాక్ బిల్లుకు లోక్‌సభ ఏ తేదీన ఆమోదం తెలిపింది?
1) డిసెంబర్ 28 2) డిసెంబర్ 30
3) డిసెంబర్ 29 4) డిసెంబర్ 27

47. కింది వాటిలో జర్మనీతో సంబంధం లేని సంస్థ ?
1) వోక్స్ వ్యాగన్ 2) ఫోర్డ్
3) హీరో 4) టయోటా

48. కేంద్రప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రుల సంఖ్య?
1) 76 2) 86 3) 73 4) 78

సమాధానాలు

1-2,	2-2,	3-2,	4-1,	5-1,	6-1,
7-2,	8-4,	9-4,	10-4,	11-3,	12-1,
13-1,	14-1,	15-1,	16-2,	17-2,	18-4,
19-2,	20-3,	21-3,	22-1,	23-1,	24-2,
25-3,	26-4,	27-2,	28-2,	29-4,	30-2,
31-1,	32-2,	33-1,	34-2,	35-3,	36-3,
37-4,	38-4,	39-2,	40-4,	41-3,	42-2,
43-2,	44-3,	45-1,	46-1,	47-4,	48-1,
49-1,	50-4.	51-3	52-1	53-4	54-2

నాయీ బ్రాహ్మణ కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : నాయీబ్రాహ్మణ కార్యవర్గం ఎన్నికలను శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంఘ భవనంలో నిర్వహించారు. 18మండలాలకు చెందిన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా అంజన్ కుమార్, కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్, కోశాధికారిగా మురళీను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నాయీబ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృ షి చేస్తామన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రాయితీ రుణాలను అర్హులకు అందిస్తామన్నారు. ప్రతినెల మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని చర్చించుకోవాలన్నారు.

యాచకులకు అన్నదానం



యాచకులకు అన్నదానం చేస్తున్న సొసైటీ సభ్యులు

తెలంగాణచౌక్: సూరజ్ జాదవ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం యాచకులకు అన్నదానం చేశారు. జిల్లా కేంద్రంలోని శని మందిరం వద్ద యాచకులకు అన్నదానం చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షురాలు చౌహాన్ శశికళ మాట్లాడుతూ.. తినడానికి తిండి లేక ఎందరో మంది యాచకులు అర్ధాకలితో గడుపుతున్నారన్నారు. అలాంటి వారికి తోచినంత సహాయం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు నర్సింగ్, రామకృష్ణ, రాహుల్, శ్రీపతివార్ శ్రీనివాస్, గంట భగవాండ్లు, పతిహార ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

జైనథ్ : మండలంలోని సాంగ్వీ గ్రామానికి చెందిన చుక్కబొట్ల మోహన్ ఇటీవల మృతి చెందడంతో మున్నూరు కాపు సంఘం నాయకులు ఆ కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. సంఘం తరపున రూ.4వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్నురుకాపు సంఘం కన్వీనర్ లోకారి పోశెట్టి, కోకన్వీనర్ కోరెడ్డి శంకర్, సంఘం అధ్యక్షుడు సుగ్యం విఠల్, డి.కిష్టు ఉన్నారు.

సేంద్రియ ఎరువులను వాడాలి



ఎరువుల తయారిపై అవగాహన కల్పిస్తున్న ఏఈవో

జైనథ్ : మండలంలోని సాంగ్వీలో సేంద్రియ వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు కల్పించినట్లు ఏఈవో తౌసిఫ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువుల తయారు చేసుకోవడంలో మెలకువలు సూచించారు. రైతు క్షేత్రస్థాయిలో ట్రైకోడెర్మా, విరిడి, సుడోమోనాస్ తయారీ వాడకంతో కలిగే ప్రయోజనాలను రైతులకు అవగాహన కల్పించారు. ట్రైకోడెర్మావల్ల మొక్కల్లో వచ్చే ఎండు తెగులును నివారిస్తుందన్నారు. సుడో మోనాస్ వల్ల మొక్కల్లో వచ్చే వేరు కుళ్లు, నారు కుళ్లు మోదల్లో కుల్లు వాటిని నివారించవచ్చన్నారు.

బ్యాంక్ అప్పలను చెల్లించాలి

జైనథ్ : బ్యాంకుద్వారా తీసుకున్న అన్నిరకాల అప్పులను చెల్లించాలని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జైనథ్ మేనేజర్ అరవింద్ సూచించారు. మండలంలోని నిరాల గ్రామంలో శనివారం స్పెషల్ రికవరి డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రాఫ్‌లోన్లతో పాటు మహిళ సంఘాల రుణాలు, వ్యాపార దుకాణం దారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు. తీసుకున్న రుణాలను చెల్లించి తిరిగి కొత్త రుణాలను తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఫీల్డ్ ఆఫీసర్ రమేశ్ బాబు, తదితరులు ఉన్నారు.

స్వచ్ఛతకు వేళాయె...

- రేపు బల్దియాను సందర్శించనున్న కేంద్ర బృందం
- పారిశుధ్యం, ప్రజల భాగస్వామ్యంపై పరిశీలన
- మార్కులు వేసి ర్యాంకు ప్రకటించనున్న కేంద్రం
- నెల రోజులుగా ప్రజలను చైతన్యం చేస్తున్న మున్సిపల్, మెప్మా, ఐకేపీ అధికారులు



మున్సిపల్ కార్యాలయం

తెలంగాణచౌక్: కేంద్ర ప్రభుత్వం నియమించిన స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సోమవారం ఆదిలాబాద్ పట్టణంలో పర్యటించనుంది. స్వచ్ఛ భారత్‌లో భాగంగా ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన 500 పట్టణాలు, నగరాల్లో పారిశుధ్య నిర్వహణ, ప్రజల భాగస్వామ్యంపై కేంద్ర బృందాలతో సర్వే చేసి ర్యాంకులను ప్రకటిస్తోంది. మున్సిపాలిటీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసే ప్రత్యేక నిధుల విషయంలో స్వచ్ఛ సర్వేక్షన్ నివేదికలే కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర బృందం పట్టణంలో పర్యటించి పారిశుధ్య స్థితిగతులను అధ్యయనం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు అందజేయనుంది. ఈ సందర్భంగా ప్రజలు అందించే సమాచారం ఆధారంగానే బల్దియాకు మెరుగైన ర్యాంకు దక్కే అవకాశాలుంటాయి. దీంతో బల్దియా యంత్రాంగం మెరుగైన ర్యాంకుపై దృష్టి పెట్టింది. నెల రోజులుగా మెప్మా, ఐకేపీ సిబ్బంది కాలనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.

క్షేత్రస్థాయి పరిశీలన చేయనున్న బృందం..

కేంద్ర బృందం పట్టణంలో ప్రత్యక్షంగా పర్యటించి పారిశుధ్య నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో పరిశీలిస్తారు. మరుగుదొడ్ల నిర్వహణ, మురుగు నీటి వ్యవస్థ, చెత్త సేకరణ వంటి విషయాలను ప్రజలను అడిగి తెలుసుకుంటారు. వార్డుల వారీగా పారిశుధ్య కార్మికులు తడి, పొడి చెత్త సేకరణ ఎలా చేపడుతున్నారు. డంపింగ్ యార్డులో కంపోస్టు ఎరువు తయారీకి ఏర్పాట్లు ఎలా ఉన్నాయి. ఈ విషయమై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారా లేదా చూస్తారు. ప్రతిరోజూ చెత్త ఎంత ఉత్పత్తి అవుతోంది. ఉత్పత్తి అయిన చెత్త డంపింగ్ యార్డుకు చేరుతుందా లేదా.. ఓడీఎఫ్ పరిస్థితి, పబ్లిక్ టాయిలెట్ల నిర్వహణ ఎలా ఉంది. విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు, మసీదులు, దేవాలయాలు, స్వచ్ఛంద సంస్థల సహకారం ఎలా ఉంది. సిటిజెన్ బడ్డీ యాప్ ఎంత మంది వినియోగిస్తున్నారో తెలుసుకుంటారు. **మార్కుల కేటాయింపు ఇలా..**

బల్దియాలో పర్యటించనున్న కేంద్ర బృందం వివిధ విభాగాల్లో బల్దియా తీసుకుంటున్న చర్యలు, ప్రజల ఫీడ్ బ్యాక్‌ను బట్టి మార్కులను కేటాయించనున్నారు. మొత్తం 4000 మార్కులను మూడు విభాగాలుగా కేటాయించారు. మొదటి విభాగంలో 1400(35శాతం) మార్కులు బల్ది యా ప్రగతికి కేటాయించగా.. రెండవ విభాగంలో 1200(30శాతం) మార్కులు కేంద్ర బృందం ప్రత్యక్షంగా పరిశీలించిన విషయాల ఆధారంగా మార్కులను వేస్తారు. మూడో విభాగంలో 1400(35శాతం) మార్కులను ప్రజల అభిప్రాయానికి కేటాయిస్తారు. మొదటి విభాగంలో మున్సిపల్ కార్యాలయంలో రికార్డుల నిర్వహణను సరిచూస్తారు. పనుల ప్రగతిపై ఆయా సెక్షన్ల అధికారులకు అడిగి తెలుసుకుంటారు. **మెరుగైన ర్యాంకుపై దృష్టి..**

గతేడాది బల్దియా 195 ర్యాంకు సాధించింది. ఈ సంవత్సరం మరింత మెరుగైన ర్యాంకు సాధించేందుకు బల్దియా యంత్రాంగం కృషి చేస్తోంది. స్వచ్ఛ సర్వేక్షన్–2018 మార్గదర్శకాలు విడుదలైనప్పటి నుంచి అధికారులు, సిబ్బంది వార్డుల బాట పట్టారు. మంచి ర్యాంకు దక్కాలంటే పారిశుధ్య నిర్వహణపై ప్రజలు నిజాయితీగా చెప్పే అభిప్రాయాలనే కేంద్ర బృందం పరిగణలోకి తీసుకోనుంది. దీంతో నెల రోజుల నుంచి మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, బల్దియా అధికారులు, మెప్మా సిబ్బంది మహిళా స్వయం సహాయక సంఘాల సహకారంతో కాలనీల్లో పర్యటిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాల విద్యార్థులతో ర్యాలీలు చేపట్టి, మహిళలకు గులాబీ పూలు అందించి ప్రజలను చైతన్యం చేస్తున్నారు.

ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలి



స్వచ్ఛ సర్వేక్షన్ బృందం సోమవారం పట్టణంలో పర్యటిస్తుంది. మహిళా సంఘాల సహకారంతో పట్టణ ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించాం. వంద శాతం క్లీన్‌సిటీగా మార్చేందుకు అన్ని చర్యలు తీసు కుంటున్నాం. పట్టణ ప్రజ లు కూడా కేంద్ర బృందానికి సహకరించి మెరుగైన ర్యాంకు సాధించేందుకు తోడ్పాటును అందించాలి.

– రంగినేని మనీష, మున్సిపల్ చైర్‌పర్సన్

బహిరంగ ప్రదేశాల్లో చెత్తవేస్తే జరిమానా

▪ మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష ▪ కౌన్సిలర్లు, అధికారులతో కలిసి పట్టణంలో ర్యాలీ



పూల వ్యాపారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మనీష

తెలంగాణచౌక్: పట్టణ ప్రజలందరూ పరిశుభ్రతను పాటించాలని.. బహిరంగ ప్రదేశాల్లో నిర్లక్ష్యంగా చెత్త వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ రంగినేని మనీష పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్–2018లో భాగంగా కమిషనర్ మారుతీ ప్రసాద్, కౌన్సిలర్లు, బల్దియా సిబ్బందితో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. దుకాణదారులకు, ఇంటి యజమానులకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఈనెల 8న పట్టణంలో కేంద్ర బృందం పర్యటిస్తుందని తెలిపారు. పారిశుధ్య నిర్వహణకు తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారన్నారు. సోమవారం నుంచి పట్టణంలో ప్రజలందరూ చెత్తకుండీలను వినియోగించాలన్నారు. పారిశుధ్య కార్మికులు ఆటో ట్రాలీలతో చెత్తను తరలిస్తున్నారని.. వారి సేవలను వినియోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా బట్ట, జనపనారతో తయారు చేసిన సంచులను వినియోగించుకోవాలన్నారు. పట్టణంలో పర్యటించనున్న కేంద్ర బృందం నేరుగా ప్రజలను అడిగి పారిశుధ్య కార్యక్రమాలను గురించి తెలుసుకుంటారన్నారు. ప్రజలు సహకరించి మున్సిపాలిటీకి మెరుగైన ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలన్నారు. మరుగుదొడ్లు లేని వారు దరఖాస్తు చేసుకున్న వెంటనే అప్రూవల్ చేసి నిర్మించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, శైలేంధర్ వాఘ్మారే, రాజు, సురేశ్ జోషి, కార్మికులు పాల్గొన్నారు.

ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్‌గా మల్లేశ్



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్బీ ఇన్‌స్పెక్టర్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్‌గా (ఎస్‌బీఐ) శనివారం కొంక మల్లేష్ బాధ్యతలను స్వీకరించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సైలకు సీఐలుగా పదోన్నతులు కల్పిస్తూ బదిలీలు చేపట్టింది. ఇందులో భాగంగానే నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మల్లేష్‌ను సీఐగా ఉద్యోగోన్నతి కల్పించి ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేశారు. బెల్లంపల్లికి చెందిన మల్లేష్ 2009 ఎస్సై బ్యాచ్‌కు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లాలోని పెంబి, కడెం, సీసీ నస్పూర్, నిర్మల్ టౌన్ పోలీస్ స్టేషన్లలల్లో సమర్థవంతంగా ఎస్సైగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ విష్ణువారియర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

అంగన్ వాడీ కేంద్రం తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న కస్తాల ప్రేమల


ఎదులాపురం : గాంధీనగర్ కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు ఐసీడీఎస్ కార్యనిర్వహకురాలు కస్తాల ప్రేమల శనివారం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గాంధీనగర్‌లోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం, పప్పు, గుడ్లు పిల్లలకు సంపూర్ణ భోజనం ఇవ్వడం లేదని కాలనీ వాసులు ఫిర్యాదు చేశారని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రానికి ప్రతి నెల రెండో నెలకోసారి వచ్చే సరుకుల వివరాలను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించక పోవడం లబ్ధిదారులకు పౌష్ఠికాహారం ఇవ్వక పోవడంతో అంగన్ వాడీ కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బియ్యం, గుడ్లు, పప్పు, నూనె, పాలు నిలువ ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. వీటితో పాటు ఇంద్రనగర్, భూక్తపూర్ కాలనీలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు.

డ్రైవింగ్ పవర్ రద్దు చేయడం ఏకపక్షం

బేల: ఆదివాసీ ఉపాధ్యాయుల డ్రైవింగ్ పవర్‌ను రద్దు చేస్తు ఆదేశాలు జారీ చేసిన డీడీసీ డబ్ల్యూ నిర్ణయాన్ని ఆదివాసీ ఉపాధ్యాయుల అసోసియేషన్ ఆదిలాబాద్ శాఖ అధ్యక్షుడు కొడప జ్యోతిరాం తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీజీ హెచ్‌ఎం అరుణ చించుఘాట్ ఆశ్రమ పాఠశాలకు చెందిన ఆమె డ్రైవింగ్ పవర్‌ను తిరిగి యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమ్ర సుమిత్ర బాయి, తదితరులు ఉన్నారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో...

ఈ నెల 10న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 MM A/C ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

దేవి 70 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

సంధ్య 35 MM A/C ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ (2 DAYS)

SVC మహాలక్ష్మి 70 ఎంఎం - కొత్తపేట్ | శాంతి 70 ఎంఎం - నారాయణగూడ | SVC మహాలక్ష్మి 35 ఎంఎం - కొత్తపేట్

SVC సంగీత - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ - అత్తాపూర్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ
PVR పివిఆర్ - బంజారాహిల్స్
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్
PVR పివిఆర్ -పంజాగుట్ట
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-కూకట్‌పల్లి
Cinépolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ -అత్తాపూర్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్
సినీప్లానెట్ - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్
ASIAN రాధిక - కాప్రా
ASIAN M CUBE - అత్తాపూర్
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ -మూసాపేట్
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్
Cinetown సినీటౌన్ - మియాపూర్
TIVOLI టివోళి - సికింద్రాబాద్

తారకరామ - కాచిగూడ
పద్మావతి - కాచిగూడ
రామకృష్ణ - అబిడ్స్
మంజు - సికింద్రాబాద్
అంజలి - సికింద్రాబాద్
భ్రమరాంబ - కూకట్‌పల్లి
మల్లిఖార్జున - కూకట్‌పల్లి
శివపార్వతి - కూకట్‌పల్లి
అర్జున్ - కూకట్‌పల్లి
విశ్వనాథ్ - కూకట్‌పల్లి
రాజధాని కాంప్లెక్స్ 70 ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి - దిల్‌సుఖ్‌నగర్
మెగా - దిల్‌సుఖ్‌నగర్
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీరాములు 70 - మూసాపేట్
రాఘవేంద్ర 70 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర 35 - మల్కాజ్‌గిరి
రాఘవేంద్ర డీలక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి
శారద - కాప్రా
SVR'S శివశక్తి - కాప్రా
భుజంగ - జీడిమెట్ల
రంగ - జీడిమెట్ల

శ్రీసాయిరాజ - ముషీరాబాద్
గోకుల్ - ఎర్రగడ్డ
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్
ఇంద్ర - కర్మన్‌ఘాట్
జ్యోతి - ఆర్.సి.పురం
శ్రీలత - ఆర్.సి.పురం
శ్రీదేవి - ఆర్.సి.పురం
శ్రీకృష్ణ - ఉప్పల్
శ్రీనివాస - ఉప్పల్
రాజ్యలక్ష్మి - ఉప్పల్
లక్ష్మీకళామందిర్ - అల్వాల్
నర్తకి - అల్వాల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సెన్సేషన్ ఇన్సోమ్నియా - ఖైరతాబాద్
శ్రీరమణ 35 - అంబర్‌పేట్
శ్రీరమణ 70 - అంబర్‌పేట్
సుష్మ - వనస్థలిపురం
సంపూర్ణ - వనస్థలిపురం
విష్ణు - వనస్థలిపురం

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వైజయంతి - నాచారం
సాయిరంగ - మియాపూర్
అంబ - మెహదీపట్నం
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్
విజేత - బోరబండ
సత్యం - అమీర్‌పేట్
BR హైటెక్ - మాదాపూర్
సూపర్ - బాలాపూర్
ఆరాధన - తార్నాక
విమల్ - బాలానగర్
కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
యాకుత్ మహల్ - యాకుత్‌పుర
విజయలక్ష్మి - మహేశ్వరం
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు
రుక్మిణి - పటాన్‌చెరు
వెంకట్రామ - కాచిగూడ
శ్రీరామ - బహదూర్‌పుర

గెలాక్సీ - టోలిచౌకి
యాదగిరి - సంతోష్‌నగర్
ప్రియా - మల్లేపల్లి
శ్రీదేవి - చిలకలగూడ
శ్రీప్రేమ - తుక్కుగూడ
కృష్ణ సినిమా - నాగారం
స్వప్న 70 - కాటేదాన్
స్వప్న 35 - కాటేదాన్
సంతోష్ - ఇబ్రహీంపట్నం
జగదాంబ - ఘట్‌కేసర్
జ్యోతి - ఐడిఎ బొల్లారం
కృష్ణ సినిమా - అలియాబాద్
సెలక్ట్ - మచ్చబొల్లారం
వెంకటసాయి - కీసర
లక్ష్మి - శంషాబాద్
గణేష్ - శంషాబాద్
వెంకటేశ్వర - మేడ్చల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

మంత్రి ఈటలను కలిసిన ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యురాలు

సిరికొండ : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యురాలు కుస్మా నిలా దేవి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను శనివారం హైదరాబాద్‌లో ఆయన కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర కమిటీలో సభ్యురాలిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన ఎమ్మెల్యే, ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. ఆమె వెంట ఎర్రొల్ల శ్రీనివాస్, రాంపాల్‌నాయక్, దేవయ్య ఉన్నారు.

మాల సంక్షేమ సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ

బోథ్, నమస్తే తెలంగాణ : బోథ్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శనివారం మాల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలో మొదటి సారిగా మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2018 సంవత్సర క్యాలెండర్‌ను విడుదల చేశారు. బోథ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎలుక రాజు, బొమ్మెత సుభాష్, ఉపాధ్యక్షుడు మైల గంగయ్య, కోశాధికారి గోలి స్వామి, కార్యవర్గ సభ్యులు సింగారి లక్ష్మణ్, కుర్మె మహేందర్, మొగ్గు రమేశ్, గోపి, ఏర్రొల్ల రమేశ్, అమృత్‌రావ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్‌లో చేరికలు



శ్రీహరికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే బాపురావ్

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోకి కన్నుగట్ట గ్రామానికి చెందిన భారతీయ జనతా పార్టీ బోథ్ మండల శాఖ మాజీ కన్వీనర్ మునిగెల శ్రీహరి టీఆర్‌ఎస్‌లో చేరారు. శనివారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామానికి చెందిన 50 మందితో కలిసి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో బోథ్ మండలాధ్యక్షురాలు గంగుల లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నల్ల శారదరెడ్డి, సర్పంచి మంగారపు సునీత, పార్టీ మండల కన్వీనర్ ఎస్ రుక్మణ్‌సింగ్, నాయకులు గంగుల మల్లేశ్, బీ ముత్యంరెడ్డి, డీ నారాయణరెడ్డి, ఎన్ జగన్‌మోహన్‌రెడ్డి, సోలంకి సత్యనారాయణ, ఆర్ దేవన్న, కే వెంకటరమణాగౌడ్, వై లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రభానును ఆదర్శంగా తీసుకోవాలి:ఎస్పీ

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ :ఎస్సైగా ఉద్యోగోన్నతి పొందిన చంద్రభానును పోలీసులు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎస్పీ విష్ణువారియర్ అన్నారు. జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఉద్యోగోన్నతి పొందిన చంద్రబాన్‌కు శనివారం చిహ్నాంను అలంకరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బజార్‌హత్నూర్ మండలం జాతర్ల గ్రామానికి చెందిన మెస్రం చంద్రబాన్ 1985సంవత్సరంలో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారన్నారు. 1987సంవత్సరంలో కడెం మండలంలోని అల్లంపెల్లి గ్రామ శివారులో దట్టమైన అల్లంపెల్లి అడవుల్లో కుంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టు దళం చెట్ల చాటున ఉండి పోలీసులపై కాల్పులు జరిపారన్నారు. ఈ ఘటనలో ఇద్దరు ఎస్సైలు, ఒక హెడ్‌కానిస్టేబుల్, ఏడుగురు కానిస్టేబుళ్లు అమరులైయ్యారని గుర్తుచేశారు. ఈ కుంబింగ్‌లో పాల్గొన్న చంద్రభాను మావోయిస్టులతో కాల్పులు జరుపుతు వారితో పోరాడి తప్పించుకున్నారన్నారు. మావోయిస్టులతో పోరాడిన 13మంది పోలీసులను రక్షించి మెస్రం చంద్రభాను హెడ్‌కానిస్టేబుల్‌గా ఉద్యోగోన్నతి కల్పించి ముఖ్యమంత్రి సౌర్యపథకంతో అలంకరించిందన్నారు. ఇటీవలే ఉట్నూర్ డివిజన్‌లో ఆదివాసి గిరిజనుల సమస్యలపై ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో విధుల్లో కొనసాగుతూ శాంతియుత వాతావరణం కల్పించడంలో కీలక పాత్ర పోశించారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చంద్రభానుకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ డీఎస్‌బీకి బదిలీ చేశామని వివరించారు.స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎ.విశ్వప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ కొంక మల్లేశ్ , ఎస్సై అన్వర్ ఉల్‌హక్, సీసీ దుర్గం శ్రీనివాస్ ఉన్నారు.



చంద్రబాన్‌కు చిహ్నంను అలంకరిస్తున్న ఎస్పీవిష్ణువారియర్

సర్వీస్ రోడ్లకు రూ.63 కోట్లు మంజూరు



మాట్లాడుతున్న టీఆర్‌ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు రాజు

భీంపూర్: ఎంపీ జి.నగేశ్ కృషితో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి సర్వీసు రోడ్లకోసం రూ.62.80 కోట్లు మంజూరయ్యాయని టీఆర్‌ఎస్ జిల్లా యువత అధ్యక్షుడు తాటిపెల్లి రాజు వెల్లడించారు. మండలకేంద్రం తాంసిలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర నేషనల్ హైవే అథారిటీ మంత్రిత్వ శాఖతో నిరంతర చర్చలతో ఈ అభివృద్ధి పనులను ఎంపీ సాధించారని వివరించారు.జాతీయ రహదారికి బోరజ్ వద్ద ఒకటి, జందాపూర్ వద్ద ఒకటి, రాంపూర్-పొచ్చెర నడుమ మరొకటి, బట్టి సావర్గాం దగ్గర ఒకటి ఇలా జిల్లాలో 11 చోట్ల సర్వీసు రోడ్లతో గ్రామాలకు వెళ్లే బస్సులు ఇతర వాహనాలకు సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.దశాబ్దాలుగా కాంగ్రెస్, టీడీపీ చేయలేనిది టీఆర్‌ఎస్ సర్కారు చేసి చూపించిందని గుర్తుచేశారు. ఆదిలాబాద్-కరంజి(టి)-గుబిడి వరకు 50 కిలోమీటర్ల రోడ్డు ఆర్ అండ్ బీ పరిధికి వెళ్లిందని త్వరలో టెండర్ ప్రక్రియ ఉంటుందని చెప్పారు. సమావేశంలో టీఆర్‌ఎస్ కన్వీనర్లు కృష్ణ, సంజీవ్‌రెడ్డి,నాయకులు పులి నారాయణ, శ్రీధర్‌రెడ్డి,సదానందం,అరుణ్, తదితరులు ఉన్నారు.

ఎంపీ కృషి మరువలేనిది



గుడిహత్నూర్‌లో టీఆర్‌ఎస్ నాయకుల సంబురాలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ

గుడిహత్నూర్ : ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారి సమస్య పరిష్కారానికి ఎంపీ జి.నగేశ్ చేసిన కృషి మరువలేనిదని జడ్పీటీసీ కేశవ్‌గిత్తె అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ కుమ్మరి సత్యరాజ్, ఏఎంసీ చైర్మన్ ఆడె శీల మాట్లాడారు. పెన్‌గంగా నుంచి సోన్ వరకు నాలుగు వరుసల రోడ్డును అడ్డగోలుగా నిర్మించడంతో తరచుగా ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోయినా హైవే అధికారులు పట్టించుకోలేదన్నారు. విషయమై ఎంపీ జి. నగేశ్ స్వయంగా హైవే అధికారులకు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు, సర్వీస్‌రోడ్డు, అండర్‌బ్రిడ్జి అవసరాలు, లైటింగ్ ప్రాముఖ్యతను విన్నవించడంతో ఎట్టకేలకు మండల కేంద్రంలో అండర్‌బ్రిడ్జి నిర్మాణానికి రూ. 21.22 కోట్లు మంజూరు చేశారు. దీంతో ప్రమాదాల సమస్య పరిష్కారం కానున్నదని వివరించారు. నిధుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ నగేశ్‌కు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ వినోద్, సర్పంచి గోడం నిర్మల, జలంధర్, టీఆర్‌ఎస్ నాయకులు వామన్‌గిత్తె, అబ్దుల్ గఫార్, వైజునాథ్ కెంద్రె, ఎండీ గఫార్, జాదవ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అణగారిన కులాలు అభివృద్ధి చెందాలి



సమావేశంలో మాట్లాడుతున్న ట్రస్టు చైర్మన్ రవికిరణ్

ఆదిలాబాద్ టౌన్ : అణగారిన కులాల వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని వారి అభ్యున్నతికి తన వంతు సహకారం అందిస్తానని సాయి వైకుంఠ ట్రస్టు చైర్మన్ డా.రవికిరణ్ యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని యాదవ సంఘ భవనంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యాదవ సంఘం సాయివైకుంఠ ట్రస్టు ఆధ్వర్యంలో అణగారిన కులాలకు చెందిన యువతి, యువకుల కోసం అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లతో ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించి ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని తనీషా గార్డెన్‌లో ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని వివరించారు. ఆర్థిక, సామాజిక, రాజకీయంగా ఎదగడంతో పాటు ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించేందుకు తరగతులు ఉపయోగపడుతాయని అన్నారు. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలోని యువతి యువకులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతినెల వెయ్యి మంది వరకు ఏదో ఓ రూపంలో సామాజిక సేవ కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు.విలేకరుల సమావేశంలో యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నర్ర నవీన్‌యాదవ్, కుర్మ సంఘం నాయకులు, న్యాయవాది కేమ శ్రీకాంత్, ఆర్‌ఎంపీ డా క్టర్ కావటి రమేశ్ యాదవ్ పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



పశువులకు టీకాలు వేస్తున్న జిల్లా పశువైద్యాధికారి

జైనథ్ :పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు తప్పని సరిగా వేయించుకోవాలని జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి డా.డి. సురేశ్ సూచించారు. శనివారం మండలంలోని పెండల్‌వాడ గ్రామంలో నిర్వహిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు సోకే పోలియో మాదిరిగానే పశువులకు సోకే గాలి కుంటు నివారణ వ్యాధిని సంపూర్ణంగా నిషేధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సంవత్సరానికి రెండు సార్లు ఈ టీకాలను వేస్తున్నామన్నారు. ఈ వ్యాధి సోకినట్లయితే దుక్కిదున్నే పశువు కాళ్ల గిత్తెల్లో పుండ్లు ఏర్పడి వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు. ఆవులు, గెదేలకు సోకినట్లయితే నోటిలో పుండ్లు ఏర్పడి జ్వరం సోకి పాల దిగుబడి తగ్గుపోతుందన్నారు. ఈ టీకాలతో పశువులకు వ్యాధినిరోదక శక్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెండల్ వాడ పశువైద్యాధికారి కస్తాల అన్నరావు, ఆఫీస్ సబార్డినెట్ అఖిల్, స్వచ్ఛంద సంస్థ కార్యకర్తలు గంద్రత్ గణేష్, కోటేశ్వర్, ప్రభాకర్, ప్రవీణ్, సర్పంచ్ జ్యోతికిషన్, గ్రామస్తులు మహేందర్‌రెడ్డి, రాంరెడ్డి, టక్కురి సురేష్, కిష్టు, కాసర్ల అశోక్, రైతులు పాల్గొన్నారు.